ఆంధ్రజ్యోతి
జయశంకర్ భూపాలపల్లి
ములుగు
గురువారం 22 ఫిబ్రవరి 2024

జంపన్నవాగులో పుణ్యస్నానమాచరిస్తున్న భక్తులు



సొహో.. సారలమ్మ..

జయజయధ్వానాల నడుమ గద్దెపైకి..

6

- అర్ధరాత్రి 12.11గంటలకు ప్రతిష్ఠించిన పూజారులు
- నీళ్లు పోసి, హారతిపట్టి సాగనంపిన కన్నెపల్లి
- వరాలు పట్టిన మహిళలు
- పగిడిద్దరాజు, గోవిందరాజులూ గద్దెలపైకి..
- మొదలైన మేడారం మహాజాతర
- గద్దెల వద్ద పోటెత్తిన భక్తులు
- జాతరలో పెరిగిన భక్త జన సందోహం

మహాజాతరలో ఓ ఘట్టం ఆవిష్కృతమైంది. కన్నెపల్లి పులిబిడ్డ సారలమ్మ గద్దెపైకి వచ్చింది. బుధవారం ఉదయమే సారలమ్మ రాకకోసం పూజారులు కన్నెపల్లి ఆలయంలో పూజలు మొదలుపెట్టారు. సాయంత్రం ప్రధాన పూజారి కాక సారయ్య రాత్రి 7.40 గంటలకు సారలమ్మను వెదురుబుట్టలో తీసుకొని మేడారం గద్దెల వైపు బయలుదేరారు. ఈ క్రమంలో భక్తులు సారలమ్మకు పెద్దఎత్తున స్వాగతం పలికారు. వరం పట్టి మొక్కుకున్నారు. తమ్ముడి జంపన్న పలకరిస్తూ సారలమ్మ తల్లి సమ్మక్క ఆలయానికి వెళ్లింది. అక్కడ పగిడిద్దరాజు, గోవిందరాజులుతో కలిపి పూజారులు పూజలు చేశారు. అనంతరం మేడారం గద్దెల వద్ద అర్ధరాత్రి 12.11 గంటలకు పూజారులు ప్రతిష్ఠించారు. దీంతో మొక్కులు మొదలయ్యాయి. భక్తులు పోటెత్తారు. ఈ తంతుతో మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది.

\- మేడారం బృందం



సారలమ్మను గద్దెపై ప్రతిష్ఠిస్తున్న పూజారులు





తల్లి కోసం.. వేయి కళ్లతో..

- నేడు గద్దెపైకి రానున్న సమ్మక్క
- తల్లి రాక కోసం భక్తుల ఎదురుచూపు
- మేడారంలో పూర్తయిన ఏర్పాట్లు
- ఉదయం నుంచే తంతు మొదలు
- పూజారులతో మంత్రి సీతక్క చర్చలు
- తల్లిని త్వరగా తీసుకొచ్చేలా చర్యలు

6

ఏఎంసీలకు కొత్త పాలకవర్గాలు

- త్వరలో నియామకానికి ప్రభుత్వం కసరత్తు
- ఎన్నికల కోడ్ వచ్చేలోపు భర్తీకి ప్రయత్నాలు
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో 17 మార్కెట్ కమిటీలకు రిజర్వేషన్లు

వివరాలు 8వ పేజీలో...

మోరంచపల్లి వాసులను ఆదుకుంటాం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లిటౌన్, ఫిబ్రవరి 21: భూపాల పల్లి మండలంలోని మో రంచపల్లి గ్రామస్థులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుం దని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హామీ ఇచ్చారు. మోరం చపల్లి గ్రామాన్ని కలెక్టర్ భవేష్‌మి శ్రాతో కలిసి ఆయన బుధవారం సం దర్శించారు. రైతులకు పాడి పశువులను పంపి ణీ చేశారు. మోరంచపల్లి వరద బాధితులను ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదు కుంటామని అన్నారు. వర దల కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబాన్నీ ఆదుకుం టామని హామీ ఇచ్చా రు. రైతులు రెండు పంటలు నష్టపోయారని, బోర్లు కూడా దెబ్బతిన్నాయని తది తర విషయాల ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. భారీ వర్షాల కారణంగా మొత్తం 124 చెరువులు తెగిపోయాయని, చుక్కనీరు నిలువలే ని కారణంగా వచ్చే వానాకాలం వరకు ఇందిరాసాగర్ ప్రాజెక్టును నెల కొల్పి, లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి 124 చెరువులకు మరమ్మతులు చేయిస్తాన ని అన్నారు. వరదల కారణంగా పూర్తి స్థాయిలో నిరాశ్రయులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తామని భరోసా ఇచ్చారు. పాడి పశువులు నష్టపోయిన రైతులకు పూర్తి సబ్సిడీపై పశవులను అందిస్తున్న కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ భవేష్‌మిశ్రా మాట్లాడుతూ వరదల కారణంగా నష్టపోయిన మోరంచపల్లి గ్రామస్థులను సీఎస్ఆర్ నిధులు, వరద సహాయం కింద ప్రభు త్వం పరంగా, ఇతర ఎన్‌జీవోల ద్వారా ఆదుకున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పరంగా నష్టపోయిన బాధితులకు నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని అన్నారు. త్వరలోనే పాడి పశువులను అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో డీవీహెచ్ శ్రీదేవి, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం చర్చించాలి

డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి

భూపాలపల్లిటౌన్, ఫిబ్రవరి 21: విద్యారంగ సమస్యల పరి ష్కారం కోసం రాష్ట్రంలో వివి ధ ఉపాధ్యాయ సంఘాల నా యకులతో ప్రభుత్వం చర్చిం చాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) జయశం కర్ భూపాలపల్లి జిల్లా ప్రధా న కార్యదర్శి ఎ.తి రుపతి కోరా రు. జిల్లా కేం ద్రంలో బుధవా రం నిర్వహించిన డీటీఎఫ్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సం ఘం భూపా లపల్లి మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్‌కు బాధ్య తలు అప్పగించారు. ఈ సంద ర్భంగా తిరుపతి మాట్లాడుతూ ప్రస్తుతం సబ్జెక్టు టీచర్ల కొరత ఉన్న దృష్ట్యా విద్యా వలంటీర్ల ను వెంటనే నియమించాలన్నా రు. డీఎస్సీ ద్వారా త్వరలో రె గ్యులర్ టీచర్ల నియామకాలు చేపట్టాలని అన్నారు. పెండిం గ్‌లో ఉన్న మెడికల్, పీఆర్సీ, డీఏ, ఎరి యర్స్ తదితర సమ స్యలను పరిష్కరించాలని, మనఊరు-మనబడి కింద మంజూరైన నిధులతో మిగిలి న పాఠ శాలల్లో సమస్యలను పరిష్కరించాలని అన్నారు.

CUB
TRUST AND EXCELLENCE SINCE 1904

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్

క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్,
కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322. ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు: నం.1) మెసర్స్ అన్నపూర్ణ ఎంటర్‌ప్రైజెస్ పి. నం.4-105-4, బాలాజీ నగర్, ఎనుమాముల, వరంగల్-506002. నం.2) శ్రీ ఎమ్.బొడకుంట్ల రవి శంకర్, తండ్రి ముత్తిలింగం, ఇం.నం.11-22-588, ప్రతాపరుద్ర వీధి, కాశిబుగ్గ, వరంగల్-506002. నం.3) శ్రీమతి బొడకుంట్ల శ్రీలత, భర్త బొడకుంట్ల రవి శంకర్, ఇం.నం.11-22-588, ప్రతాపరుద్ర వీధి, కాశిబుగ్గ, వరంగల్-506002. 19.02.2024 నుండి చార్జ్ చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, బకాయిలతో కలిపి 18.02.2024 నాటికి రూ.82,51,569/- (రూపాయలు ఎనభై రెండు లక్షల యాభై ఒక్క వేల ఐదు వందల అరవై తొమ్మిది మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంకుకు తనఖాపెట్టిన స్థిరాస్తులు

షెడ్యూలు-A: (శ్రీ ఎం. బొడకుంట్ల రవి శంకర్, తండ్రి ముత్తిలింగంకు చెందిన ఆస్తి) వరంగల్ జిల్లా, హసన్‌పర్తి మండలం, ముచ్చర్ల గ్రామము మరియు గ్రామపంచాయతీలోని సర్వే నం.731 మరియు 732 యొక్క 200.00 చ.గజాలు లేదా 167.22 చ.మీ. విస్తీర్ణపు ఓపెన్ ప్లాట్ నం. 27 యావత్తు. సరిహద్దులు: తూర్పు: 30 అడుగుల - 0 ఇంచుల వెడల్పు రోడ్, పశ్చిమం ప్లాట్ నం.26, ఉత్తరం : ఎ. వేణుగోపాల్ యొక్క ప్లాట్ నం.28, దక్షిణం: 30 అడుగుల - 0 ఇంచుల వెడల్పు రోడ్.

రిజర్వు ధర: రూ. 18,00,000/-
(రూపాయలు పద్దెనిమిది లక్షలు మాత్రమే)

షెడ్యూలు - D : (శ్రీ ఎం. బొడకుంట్ల రవి శంకర్, తండ్రి ముత్తిలింగంకు చెందిన ఆస్తి) వరంగల్ జిల్లా, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గీసుకొండ మండలం, స్తంభంపల్లి గ్రామము మరియు గ్రామ పంచాయతీలోని నం.1 -4 ఆర్‌సిసి బిల్డింగ్, విస్తీర్ణం : 239.50 చ.గజాలు లేదా 200.29 చ.మీ. సరిహద్దులు: తూర్పు: 15 అడుగుల - 0 ఇంచుల వెడల్పు రోడ్, పశ్చిమం: బాబూరావ్ భూమి, ఉత్తరం : ఎం. రాజేందర్ యొక్క ఇ.నం.1-3, దక్షిణం: ఎం. మురళీధర్ మరియు ఎం. రాజేందర్ యొక్క ఖాళీస్థలం.

రిజర్వు ధర: రూ.18,00,000/-
(రూపాయలు పద్దెనిమిది లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు	
రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
12-03-2024	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, వరంగల్ శాఖ, నం.9-10-2, జె.పి.ఎన్.రోడ్, వరంగల్-506002. టెలిఫోన్ నం. 0870-2421124, సెల్ నం. 9347205227

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు : 1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, వరంగల్ శాఖ, నం.9-10-2, జె.పి.ఎన్.రోడ్, వరంగల్-506002 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్డను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.ల లేదా ఆలోగా అధీకృత [illegible]

ప్రదేశం: కుంబకోణం, తేది : 20-02-2024 అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287 టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

CUB
TRUST AND EXCELLENCE SINCE 1904

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్

క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్,
కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322. ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు: నం.1) M/s. కుంట రాజ గోవిందు సన్స్, షాప్ నం.164, న్యూ గ్రెయిన్ మార్కెట్, ఎనుమాముల, వరంగల్-506002, నం.2) శ్రీ దేవులపల్లి రమేష్ తండ్రి శంకరయ్య, ఇం.నం.MIG-II, 158/1, కీర్తి నగర్ కాలనీ, గీసుగొండ మండలం, వరంగల్-506013. నం.3) శ్రీమతి దేవులపల్లి అనిత భర్త దేవులపల్లి రమేష్, ఇం.నం.MIG-II, 158/1, కీర్తి నగర్ కాలనీ, గీసుగొండ మండలం, వరంగల్-506013 వారి నుండి 19.02.2024 నుండి చార్జ్ చేయబడే తదుపరి వడ్డీ మరియు బ్యాంకుకు ఇతర బకాయి, ఇతర ఖర్చులతో కలుపుకొని 18.02.2024 నాటికి మొత్తము రూ.63,00,242/- (రూపాయలు అరవై మూడు లక్షల రెండు వందల నలభై రెండు మాత్రమే) రాబట్టుకొనుటకు SARFAESI చట్టం 2002 క్రింద సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

గమనిక: 18% ROI వంతున రూ.1,00,000/- మొత్తం కొరకు సౌకర్యం కొరకు మీలోని నం.2 చే అభ్యర్థించబడిన విధంగా ఆర్థిక సహాయం (CREDIT CARD AGAINST LOAN : 51212002003 1106) తేది. 27-05-2019 న మా 170-వరంగల్ శాఖ పొడిగించినది. అది 15.05.2021న NPA గా వర్గీకరించబడినది. మరియు 18.02.2024 నాటికి మిగిలిన బకాయి రూ.1,79,833/- (రూపాయలు ఒక లక్ష డెబ్బై తొమ్మిది వేల ఎనిమిది వందల ముప్పై మూడు మాత్రమే) ఫుల్ చెల్లింపు తేది వరకు 19.02.2024 నుండి చార్జ్ చేయబడే నెలవారీ వాయిదాలతో 2.00% వంతున అపరాధ వడ్డీ మరియు తదుపరి వడ్డీ బకాయిగా ఉన్నది.

మా బ్యాంక్‌కు తనఖా పెట్టిన స్థిరాస్తి
(శ్రీ దేవులపల్లి రమేష్ తండ్రి శంకరయ్యకు చెందిన ఆస్తి)

ఐటం నం.-III: వరంగల్ జిల్లా రిజిస్ట్రేషన్ మరియు వరంగల్ (రూరల్) సబ్ రిజిస్ట్రార్ పరిధులలోని వరంగల్, వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధులలోని వరంగల్ సిటీ & రూరల్ జిల్లా, గీసుకొండ మండలం, గొర్రెకుంట గ్రామం, కీర్తి నగర్, తెలంగాణ హౌసింగ్ బోర్డ్ కాలనీ వద్ద కలిగిన 594.00 చ.అ.లు ప్లింత్ ఏరియాతో RCC రూఫ్‌తో 233.33 చ.గజాలు లేదా 195.09 చ.మీటర్లు విస్తీర్ణం కలిగిన దీని GWMC H.No.45-8-528(పాత), 45-8-415(కొత్త) సదృశంగా ఉన్నట్టి G.P.H.No.528, MIG కలిగిన ఖాళీ స్థలంతో ఇల్లు ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: ఇం.నం.527 MIG, పశ్చిమం: రోడ్/THB ఖాళీ భూమి, ఉత్తరం: రోడ్, దక్షిణం: ప్రైవేట్ భూమి.

రిజర్వు ధర: రూ. 35,00,000/-
(రూపాయలు ముప్పై ఐదు లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు	
రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
12-03-2024	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, వరంగల్ శాఖ, నం.9-10-2, J.P.N. రోడ్, వరంగల్-506002 టెలిఫోన్ నం.0870-2421124, సెల్ నం.9347205227

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు : 1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, వరంగల్ శాఖ, నం.9-10-2, J.P.N. రోడ్, వరంగల్-506002 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్డను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.02.00 గం.ల లేదా ఆలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్డను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం.0870-2421124, సెల్ నం.9347205227 లను [illegible]

ప్రదేశం: కుంబకోణం, తేది : 20.02.2024 అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287 టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

యశోద హాస్పిటల్స్

యశోద మెడికల్ సెంటర్

ఎస్‌బిఐ పక్కన, నక్కలగుట్ట, హన్మకొండ

సూపర్ స్పెషాలిటీ వైద్యనిపుణులు మీ చేరువలో

ప్రత్యేకతలు	వైద్యులు	తేది - సమయం
ఎండోక్రైనాలజీ వ్యాధులు: షుగర్, థైరాయిడ్, పిల్లల్లో వయసుకు తగ్గ ఎదుగుదల లేకపోవడం, అవాంఛిత రోమాలు, మరియు అన్ని రకాల హార్మోన్స్ సంబంధిత వ్యాధులు	డా॥ ఆశిష్ రెడ్డి బండి MD, DM (Endocrinology) సీనియర్ కన్సల్టెంట్ ఎండోక్రైనాలజిస్ట్	22-02-2024 4వ గురువారం ఉదయం 10 గం. నుండి మధ్యాహ్నం 3 గం. వరకు
ఆర్థోపెడిక్ / కీళ్ళమార్పిడి కన్సల్టేషన్: మోకాళ్ళు, తుంటి, మోచేయి, కీళ్ళ మార్పిడి, మరియు ఎముకల సంబంధిత వ్యాధులు	డా॥ నితీష్ భాన్ MBBS, DNB, MCh, MNAMS (Orthopaedic Surgery), Fellow MIS Joint Replacement, Arthroscopy & Advanced Reconstruction సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్	
వెన్నెముక వ్యాధులకు కన్సల్టేషన్: నడుము నొప్పి, మెడ నొప్పి, కాళ్ళు, చేతులు తిమ్మిర్లు, నరం ఒత్తిడి సమస్యలు వెన్నెముక (ఫ్రాక్చర్ ట్రీట్‌మెంట్స్), పార్శ్వగూని చికిత్స (స్కోలియోసిస్ సర్జరీ), వెన్నెముక ఇన్ఫెక్షన్, అడ్వాన్స్‌డ్ స్పైనల్ టెక్నిక్స్	డా॥ వంశీ కృష్ణ వర్మ పి MS (Orthopaedics) Fellowship in Spine Surgery (Sweden) Fellowship in Spine Surgery (France) సీనియర్ కన్సల్టెంట్ స్పైన్ సర్జన్	23-02-2024 4వ శుక్రవారం ఉదయం 10 గం. నుండి మధ్యాహ్నం 3 గం. వరకు
కిడ్నీ వ్యాధులకు కన్సల్టేషన్: కిడ్నీ మార్పిడి అవసరం ఉన్న వాళ్ళు, డయాబెటిస్ వల్ల వచ్చే కిడ్నీ వ్యాధులు, అధిక రక్తపోటు, మధుమేహం వ్యాధిగ్రస్తులలో మూత్రపిండాల సమస్యలు, హీమో డయాలసిస్ మరియు పెరిటోనియల్ డయాలసిస్ సమస్యలు	డా॥ అరుణ్ కుమార్ పొన్న MD, DM Nephrology, Fellowship in Clinical (Dialysis, Transplant) & Critical Care Nephrology, American Hypertension Society Certified Specialist - Ottawa, Canada కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్	
ఊపిరితిత్తుల వ్యాధులకు కన్సల్టేషన్: దీర్ఘకాలిక దగ్గు, శ్వాసలో గురక, శ్వాస తీసుకోవటంలో కష్టం, టీబి (క్షయ), ఊపిరితిత్తులలో ఇన్ఫెక్షన్, ఊపిరితిత్తుల క్యాన్సర్, ఆస్తమా, అలర్జీ మరియు సిఓపిడి	డా॥ సాయి రెడ్డి MD, FCCP, FAPSR (Pulmonology) కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్	
క్యాన్సర్ వ్యాధులకు కన్సల్టేషన్: మానని పుండ్లు, రొమ్ములో కణుతులు, గర్భసంచి క్యాన్సర్, థైరాయిడ్ క్యాన్సర్, జీర్ణకోశ క్యాన్సర్, రెక్టమ్ క్యాన్సర్, నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్ మరియు ప్రోస్టేట్ క్యాన్సర్	డా॥ భరత్ ఎ వాస్వాని MD, DM (Medical Oncology), MRCP UK (Medical Oncology), ECMO, PDCR కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ & హెమటాలజిస్ట్	24-02-2024 4వ శనివారం ఉదయం 10 గం. నుండి మధ్యాహ్నం 3 గం. వరకు
సర్జికల్ గ్యాస్ట్రో వ్యాధులకు కన్సల్టేషన్: దీర్ఘకాలిక జీర్ణకోశ సంబంధిత సమస్యలు, కాలేయ సమస్యలు - కామెర్లు, లివర్ గడ్డలు, పిత్తాశయం, పిత్తవాహికలో రాళ్ళు, అతి క్లిష్టమైన ఉదర సంబంధిత సర్జరీస్, లాప్రోస్కోపిక్ & రోబోటిక్ సర్జరీస్	డా॥ పవన్ కె అద్దాల MBBS, MS (Gen Surgery), DNB (Surg Gastroenterology), FALS (Oncology) కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ & బేరియాట్రిక్ సర్జన్	
న్యూరాలజీ కన్సల్టేషన్: పక్షవాతము, ఎపిలెప్సీ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, మెడ / వెన్ను నొప్పి, మతిమరుపు, పార్కిన్సన్స్, నరాల బలహీనతలు, వణుకు / నడక ఇబ్బంది, మెదడుకు సంబంధించిన ఇతర జబ్బులు	డా॥ శివరామ్ రావు కె MBBS (Osmania), MD (Manipal), DM (NIMS) కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్	27-02-2024 4వ మంగళవారం ఉదయం 10 గం. నుండి మధ్యాహ్నం 3 గం. వరకు
రక్త సంబంధిత వ్యాధులు: ప్లేట్‌లెట్స్ సంఖ్య తగ్గడం / పెరగడం, బ్లడ్ క్యాన్సర్, లింఫోమా, మైలోమా, రక్తహీనత, రక్త సంబంధిత వ్యాధులు, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ అన్ని రకాల బ్లడ్ క్యాన్సర్ సంబంధిత వ్యాధులు	డా॥ శివ కుమార్ కె MBBS, DNB (Gen Medicine), DNB (Hematology) అసోసియేట్ కన్సల్టెంట్ హెమటాలజిస్ట్	
క్యాన్సర్ వ్యాధులకు కన్సల్టేషన్: మానని పుండ్లు, రొమ్ములో కణుతులు, గర్భసంచి క్యాన్సర్, థైరాయిడ్ క్యాన్సర్, జీర్ణకోశ క్యాన్సర్, రెక్టమ్ క్యాన్సర్, నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్ మరియు ప్రోస్టేట్ క్యాన్సర్	డా॥ హేమంత్ ఉదయరాజా MS (General Surgery), MCh (Surgical Oncology), DNB (Surgical Oncology) డైరెక్టర్ ఆంకాలజీ & మినిమల్ యాక్సెస్ ఆంకో సర్జరీ & రోబోటిక్ సర్జన్	28-02-2024 4వ బుధవారం ఉదయం 10 గం. నుండి మధ్యాహ్నం 3 గం. వరకు

అపాయింట్‌మెంట్ కొరకు: 0870 - 2427777 | 2447778 | 2447779



కన్నెపల్లి నుంచి సారలమ్మను తీసుకొస్తున్న వడ్డెలు



జంపన్న వాగు నుంచి మేడారానికి సారలమ్మను తీసుకొస్తున్న పూజారులు

సాహో.. సారలమ్మా..

- జయజయధ్వానాల నడుమ గద్దెపైకి..
- రాత్రి 9గంటలకు ప్రతిష్ఠించిన పూజారులు
- నీళ్లు పోసి, హారతిపట్టి సాగనంపిన కన్నెపల్లి



హనుమకొండ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): కన్నెపల్లి ఆడబిడ్డ సారలమ్మ బుధవారం మేడారం గద్దెపైకి చేరుకున్నది. ప్రత్యేక పూజల అనంతరం వడ్డెరలు (ఆదివాసీ పూజారులు) తల్లిని అశేష భక్తజనం వెంటరాగా డప్పుచప్పుళ్లు, కోయనృత్యాలు, భక్తుల కేరింతలు, శివసత్తుల పూనకాలు, జయజయధ్వానాల బుధవారం అర్ధరాత్రి 12.11 గంటలకు మధ్య గద్దెపైకి చేర్చారు. పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనానికి అవకాశం కల్పించారు. అప్పటికే అక్కడ క్యూలో వేచి ఉన్న భక్తులు తల్లి సారలమ్మను దర్శించి తరించారు.

ఉదయం నుంచే పూజలు

సారలమ్మను గద్దెపైకి తోడ్కొని వచ్చే ప్రక్రియ బుధవారం ఉదయం నుంచే మొదలైంది. కన్నెపల్లిలోని సారలమ్మ గుడిని పూజారుల కుటుంబ సభ్యులు ఉదయం శుద్ధి చేశారు. గుడిలోపల, బయట అలికి ముగ్గులు వేసి అందంగా అలంకరించారు. మామిడి తోరణాలను కట్టారు. సాయంత్రం అసలైన పూజాతంతు మొదలైంది. సారలమ్మ పూజాసామగ్రిని, ఆడేరాలు, పసిడికుండలను పసుపు కుంకుమలతో అలంకరించారు. ప్రధాన పూజారి కాక సారయ్యతో పాటు ఇతర వడ్డెలు రహస్యపూజలు చేశారు. లోపల పూజలు జరుగుతున్నంత సేపు గుడి బయట ఆదివాసీ కళాకారులు డోలువాయిద్యాలతో సంప్రదాయ నృత్యాలు చేశారు. శివసత్తులు శిగాలు ఊగారు. సారలమ్మ రాకను కళ్లారా చూడాలన్న తపనతో భక్తులు భారీ సంఖ్యలో కన్నెపల్లికి చేరుకున్నారు. గుడి ఆవరణ అంతా కిటకిటలాడింది. సాయంత్రం 7 గంటల వరకు గుడిలోపల పూజా తంతు జరిగింది. పూజారి కాక సారయ్య సారలమ్మను వెదురుబుట్టలో తీసుకొని రాత్రి 7.40 గంటలకు బయలుదేరారు. దీంతో అప్పటివరకు గుడి బయట వేచి ఉన్న భక్తజనం పూనకం వచ్చినట్టు ఊగిపోయారు. సంతానం లేని వారు పిల్లల కోసం వరాలు పట్టారు. గుడిలో హారతి ఇచ్చి గంటానాదం, బూర కొమ్ముతో ధ్వని చేయడంతో మహిళలు గుడికి ఎదురుగా తడిబట్టలతో సాగిలపడ్డారు. పూజారి సారయ్య సారలమ్మ తల్లి రూపంతో గుడిబయట అడుగుపెట్టి దారికి అడ్డంగా పడుకున్న మహిళపై పసుపు కుంకుమలు, అక్షింతలు, శుద్ధజలాన్ని చల్లుతూ వారిని దాటుకుంటూ ముందుకు సాగారు. సారలమ్మ తల్లి రూపాన్ని తాకాలన్న తపనతో భక్తులు పూజారి వద్దకు చేరుకునేందుకు పెద్ద ఎత్తున చొచ్చుకువచ్చారు. అప్పటికే అక్కడ పెద్ద సంఖ్యలో మోహరించిన పోలీసులు బలగాలను వారిని నిలువరించడం కష్టంగా మారింది. రోప్‌పార్టీలు పూజారులకు రక్షణ వలయంగా నిలబడి దారి కల్పించారు. భక్తులు చొచ్చుకురాకుండా అడ్డుగా నిలిచారు. సారలమ్మ మేడారంవైపు సాగివస్తుండగా కన్నెపల్లి గ్రామస్థులు ఎదురెల్లి హారతులు ఇచ్చారు. తమ ఇళ్ల ముందు నిల్చొని స్వాగతం పలికారు. తల్లి ప్రయాణించే మార్గంలో అడుగడుగునా నీళ్లారపోశారు. కోళ్లు మేకలను బలిచ్చారు. మొక్కులను సమర్పించుకున్నారు. సారలమ్మ తల్లీ.. మమ్మల్ని చల్లంగా చూడంటూ వేడుకున్నారు. కన్నెపల్లి నుంచి మేడారం వరకు రెండు కిలోమీటర్ల దూరం దారి పొడవునా భక్తులు బారులుతీరి సారలమ్మకు నీరాజనాలు పలికారు.

జంపన్నవాగు వద్ద పూజలు

కన్నెపల్లి నుంచి సారలమ్మ జంపన్నవాగు వద్దకు 9గంటలకు చేరుకుంది. అక్కడ పూజలు చేసిన అనంతరం వాగును దాటుతూ పూజారులు ముందుకు సాగారు. వాగుకు ఇటువైపున ఒడ్డుపై ప్రతిష్ఠితమైన నాగులమ్మ వద్ద ఆగి అక్కడ కూడా నాగులమ్మ పక్షాన సారలమ్మకు పూజలు నిర్వహించారు. ఆతర్వాత అక్కడి నుంచి మేడారంలోని సమ్మక్కగుడికి సారలమ్మను తీసుకువచ్చారు.

గద్దెలపైకి ముగ్గురు..

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల నుంచి చేరిన పగిడిద్దరాజుతోపాటు గోవిందరాజులు సహా సమ్మక్క గుడిలో 10.03గంటలకు సారలమ్మకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పగిడిద్దరాజుకు, సమ్మక్కకు కల్యాణ తంతు నిర్వహించారు. ఆ తర్వాత గోవిందరాజు, పగిడిద్దరాజు తోడు రాగా సారలమ్మను మేడారం గద్దె వద్దకు చేర్చారు. ప్రత్యేక పూజా కార్యక్రమం అనంతరం ప్రతిష్ఠించారు. ఇదే ప్రాంగణంలో ఒక వైపు గోవిందరాజును, మరో వైపు పగిడిద్దరాజును వారి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గద్దెలపై వేంచేయించారు. దీంతో మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర తొలిఘట్టం దిగ్విజయంగా పూర్తయింది. సారలమ్మ రాక సందర్భంగా గద్దెల వద్ద భక్తులు పోటెత్తారు. క్యూలైన్లో గంటల తరబడి ఓపిగ్గా వేచి ఉండి దర్శనం చేసుకున్నారు. సారలమ్మ గెద్దపైకి వస్తున్న తరుణంలో పోలీసులు ఎక్కడిక్కడ రాకపోకలను నిలిపివేశారు. దర్శనాన్ని సైతం ఆపివేశారు. సారలమ్మను గద్దెపై నిలిపిన తర్వాత దర్శనానికి తిరిగి అనుమతిచ్చారు.



తల్లి కోసం.. వేయి కళ్లతో..

- సమ్మక్క రాక కోసం భక్తుల ఎదురుచూపులు
- నేడే గద్దెపైకి రానున్న భక్తకోటి కల్పవల్లి

హనుమకొండ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): కోట్లాది మంది ఎంతో ఆత్రుతగా, ఆరాధనగా ఎదురుచూస్తున్న వనదేవత సమ్మక్క గురువారం మేడారంలోని గద్దెపైకి రానున్నది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. సమ్మక్క రాకతో మేడారం మహాజాతర శిఖరాగ్రస్థాయికి చేరుకుంటుంది. పరిపూర్ణత సంతరించుకుంటుంది. తల్లిని గద్దెలపైకి తోడ్కొని వచ్చే ఘట్టం అపూర్వం. అద్వితీయం. ఆ తల్లిని దర్శించుకొని పునీతులు కావాలనుకునే భక్తుల భక్తావేశానికి పరాకాష్ఠ.

తల్లి ఆగమనం ఉదయం నుంచే మొదలవుతుంది. తొలుత మేడారంలోని సమ్మక్క గుడిని శుద్ధి చేస్తారు. మామిడితోరణాలు కడతారు. శక్తిపీఠాన్ని ఎర్రమన్నుతో అలికి ముగ్గులు వేస్తారు. పూజారులు అడవికి వెళ్లి వెదురువనం, అడెరాలు తెచ్చి గద్దెపై నిలుపుతారు. ఆడెరాలను పసుపు, కుంకుమలతో అలంకరిస్తారు. సాయంత్రం ప్రధాన పూజారి కొక్కెర క్రిష్ణయ్య నేతృత్వంలో పూజారుల బృందం చిలుకల గుట్టపైకి వెళతారు. గుట్టపై ఉన్న సమక్క రూపమైన కుంకుమభరిణ, ఇతర పూజా సామగ్రిని శుద్ధి చేసి ప్రత్యేక పూజలను నిర్వహిస్తారు. గుట్టపైకి ప్రధాన పూజారి ఒక్కరే వెళతారు. అక్కడ పూజాతంతు అంతా గోప్యంగా జరుగుతుంది. పూజ పూర్తయిన తర్వాత పూజారి తల్లిస్వరూపాన్ని తీసుకొని కిందకు వస్తున్నట్టు సంకేతం ఇస్తారు. క్రిష్ణయ్యతో పాటు మిగతా పూజారులు తల్లిని తీసుకొని కిందకు దిగగానే అప్పటి వరకు గుట్ట కింద ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్న మంత్రులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులు స్వాగతం పలుకుతారు. సమ్మక్క తల్లికి గౌరవవందనంగా ఎస్పీ గాలిలో మూడు సార్లు కాల్పులు జరుపుతారు. గుట్టపై నుంచి సమ్మక్క కిందకు ఏతెంచే వరకు గుట్ట కింద ఆదివాసీ కళాకారులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇస్తారు. డోలు వాయిద్యాలతో నృత్యాలు చేస్తారు. ఆట పాటలతో అలరిస్తారు.

పూజారులు సమ్మక్క తల్లితో కిందకు దిగిన తర్వాత అత్యంత వేగంగా మేడారం గద్దెవైపు కదులుతారు. తల్లిరాక కోసం అప్పటికే గుట్ట వద్ద ఎదురుచూస్తున్న వేలాదిమంది పూజారుల వెంట గద్దెలవైపు కదులుతారు. తల్లిని దర్శించుకునేందుకు, ఆ తల్లిని స్పృశించేందుకు తహతహలాడుతారు. దారి పొడవునా బారులు తీరి నిల్చుంటారు. మంగళహారతులు పడతారు. కోళ్ల, గొర్రెలను బలిఇస్తారు. దీంతో తల్లి సాగే మార్గమంతా రక్తసిక్తమవుతుంది. రక్తం వరదలా ప్రవహిస్తుంది. శిగాలూగే శివసత్తులతో, భక్తావేశంతో ఊగిపోయే భక్తులను నియంత్రించడం పోలీసులకు కష్టమౌవుతుంది. రోప్‌పార్టీలు పూజారుల బృందానికి రక్షణ వలయంగా నిలిచి వడివడిగా ముందుకు సాగేలా దారిని సుగమం చేస్తారు. సమ్మక్క తల్లిని వీలైనంత మేరకు రాత్రి 9-10 గంటల మధ్య గద్దెపైకి పూజారులు తీసుకువచ్చేలా జిల్లా యంత్రాంగం ప్రయత్నాలు చేస్తోంది. సమ్మక్క గద్దెపైకి చేరుకోవడంతో జాతర పరిపూర్ణమవుతుంది. భక్తకోటి ఆవేశం కట్టలు తెగుతుంది. మొక్కులు ఊపందుకుంటాయి.

ఏర్పాట్లపై మంత్రి సీతక్క చర్చ

సమ్మక్కరాక సందర్భంగా ఏర్పాట్లపై రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) బుధవారం పూజారులు, అధికారులతో చర్చించారు. బుధవారం పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ద బోయిన జగ్గారావు నివాస గృహానికి వెళ్లి సమ్మక్క ఆలయ శుద్ధి గురించి చర్చించారు. అనంతరం సమ్మక్క గుడిని సందర్శించారు. అక్కడి నుంచి గద్దెలకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత మేడారంలోని హరిత హోటల్‌లో ఏర్పాటుచేసిన చేనేత వస్త్ర ప్రదర్శనకు సంబంధించిన థీమ్ పెవిలియన్‌ను ప్రారంభించారు.

భక్తి, సంప్రదాయం, సమాజ స్ఫూర్తి కలయిక మేడారం

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ట్వీట్



హనుమకొండ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి) : ఆసియాలోకెల్లా అతి పెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమక్క-సారలమ్మ జాతరపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. జాతరపై ట్వీట్ చేశారు. ఈ జాతరను పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనుల అతిపెద్ద పండుగల్లో సమ్మక్క-సారలమ్మ జాతర ఒకటి. ఈ జాతర భక్తి, సంప్రదాయం, సమాజ స్ఫూర్తిల గొప్ప కలయిక అని ఎక్స్ వేదికగా ప్రధాని ట్వీట్ చేశా రు. మనమంతా ఆ వనదేవతలకు ప్రణమిల్లుదాం.. అని పేర్కొన్నారు. ఈ వన దేవతలు అభివ్యక్తీకరించిన ఐక్యతా స్ఫూర్తిని, పరాక్రమాన్ని గుర్తు చేసుకుంటామని ట్వీట్ చేశారు.

ఆత్మగౌరవ పోరాట ప్రతీకలు సమ్మక్క, సారక్క

- ట్విటర్(ఎక్స్) వేదికగా జాతర శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్

మేడారం బృందం, ఫిబ్రవరి 21: ఆత్మగౌరవ పోరాట ప్రతీకలు, ఆదివాసీ అమ్మలు సమ్మక్క, సారక్క జాతరకు వచ్చే భక్తులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ట్విటర్(ఎక్స్) వేదికగా బుధవారం ఆయన సందేశం పంపించారు. 'దేశంలో అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారానికి తరలుతున్న భక్తకోటికి శుభాకాంక్షలు.. అమ్మల దర్శనం చేసుకొని అంతా ఆశీస్సులు పొందాలి. జాతర రాకపోకల సమయంలో అంతా క్షేమంగా గమ్యస్థానాలు చేరాలి.. దర్శనం సంపూర్ణం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు' పేర్కొన్నారు.

అమ్మల చెంతకు ప్రముఖులు

- నేడు మేడారానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- రేపు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గవర్నర్ తమిళిసై, సీఎం రేవంత్ రెడ్డి రాక
- బందోబస్తు ఏర్పాటు చేస్తున్న పోలీసులు



తొలిసారి ద్రౌపది ముర్ము



కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

హనుమకొండ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): మేడారం వనదేవతలను దర్శించుకునేందుకు ప్రముఖులు క్యూకడుతున్నారు. ఆసియాలోకెల్లా అతిపెద్ద ఆదివాసీ జాతర అయిన మేడారానికి గురు, శుక్రవారాల్లో నలుగురు వీవీఐపీలు వస్తున్నారు. కేంద్ర సాంస్కృతిక వ్యవహారాలు, పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి గురువారం ఉదయం రానుండగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం చేరుకుంటారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మొదటిసారి సమ్మక్క సారలమ్మ జాతరను సందర్శించనున్నారు. శుక్రవారం ఉదయం ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు చేరుకొని అక్కడి నుంచి ప్రత్యేక సైనిక హెలికాప్టర్‌లో మేడారం చేరుకుంటారని సమాచారం. రాష్ట్రపతికి ఘన స్వాగతం పలికేందుకు అధికార యంత్రాంగం సిద్ధమవుతోంది. ద్రౌపతి ముర్ము నిలువెత్తు బంగారాన్ని తల్లులకు సమర్పించిన అనంతరం ప్రత్యేక పూజలు చేస్తారు. రాష్ట్రపతి స్థాయి రాజ్యాంగాధినేత మేడారం జాతరకు రావడం ఇదే మొదటి సారి. రాష్ట్రపతి రాకతో జాతర ప్రాశస్త్యం ప్రపంచవ్యాప్తంగా మరింత ప్రాచుర్యం పొందనున్నది. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి గురువారం మేడారం జాతరకు వస్తున్నారు. నిలువెత్తు బంగారాన్ని అమ్మవారికి సమర్పించిన తర్వాత గద్దెలను దర్శించుకుంటారు. అనంతరం మేడారం జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించనున్నట్టు తెలుస్తోంది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కీలక ప్రకటన చేస్తారని భక్తులు ఆశిస్తున్నారు. మేడారాన్ని జాతీయ పండుగ (నేషనల్ ఫెస్టివల్)గా ప్రకటించాలన్న డిమాండ్ చాలా కాలంగా ఉంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మేడారం జాతరను జాతీయ పండుగగా ప్రకటించే విషయమై సూత్రప్రాయంగా ప్రకటించారు. ఆ తర్వాత దాని ఊసే లేదు. ఈ సారి కూడా స్టేట్ ఫెస్టివల్‌గానే జాతర జరుగుతోంది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాక ప్రాధాన్యత సంతరించుకుంది. జాతర నిర్వహణకు కేంద్రం ఈసారి రూ.3 కోట్లు ఇచ్చింది. గత జాతర కన్నా రూ.50 లక్షలను అదనంగా మంజూరు చేసింది. కిషన్‌రెడ్డి వెంట ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పలువురు బీజేపీ నేతలు మేడారం వస్తున్నారు.

రేపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి..

సీఎం రేవంత్ రెడ్డి రాక సందర్భంగా అధికారులు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగే మొదటి జాతర అయినందు వల్ల సీఎంతో పాటు పలువురు మంత్రులు కూడా వెంట వస్తున్నారు. మధ్యాహ్నం 12గంటలకు హెలికాప్టర్ ద్వారా మేడారంలో దిగుతారు. తల్లులకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించి పూజలు చేస్తారు. అనంతరం జాతర నిర్వహణ, ఏర్పాట్లపై అధికారులతో సమీక్షిస్తారు. గత జాతర సందర్భంగా ప్రతిపక్ష పార్టీ నేతగా మేడారం వచ్చిన రేవంత్ రెడ్డి ఇక్కడి నుంచే పాదయాత్రను ప్రారంభించారు. ఈ సారి సీఎం హోదాలో వస్తున్నారు. సీఎం రాకను పురస్కరించుకొని జిల్లా మంత్రులు సీతక్క, కొండా సురేఖ ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

గవర్నర్ తమిళిసై రాక

రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ కూడా శుక్రవారమే మేడారం జాతరకు వస్తున్నారు. ఆమె రాక సందర్భంగా జాతరలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో గవర్నర్‌కు ప్రొటోకాల్ ప్రకారం ఘన స్వాగతం పలికేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 2022లో మేడారానికి వచ్చిన గవర్నర్‌ను అధికార యంత్రాంగం పట్టించుకోలేదు. ప్రొటోకాల్ కూడా పాటించలేదు. ఇద్దరు మంత్రులు జాతరలోనే ఉన్నప్పటికీ స్వాగతం సైతం పలకలేదు. కలెక్టర్‌తో సహా ఉన్నతాధికారులు సైతం దూరంగా ఉన్నారు. ఇదేమీ పట్టించుకోకుండా గవర్నర్ తల్లులను దర్శించుకొని వెనుదిరిగారు.



'ఆత్మగౌరవ ప్రతీక' సంకలనం అద్వితీయం

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 21: మేడారం సమ్మక్క-సారలమ్మ ప్రాశస్త్యం, మహాజాతరపై 'ఆత్మగౌరవ ప్రతీక' అనే శీర్షికతో రూపొందించిన సంకలాన్ని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు బుధవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఖమ్మం నగరానికి చెందిన కవయిత్రి బండి ఉషా ఈ పుస్తకానికి సంపాదకత్వం వహించారు. మేడారం మహాజాతర ప్రారంభం రోజునే సంకలనాన్ని ఆవిష్కరించడం విశేషం. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. కోట్లాది మంది ప్రజల పూజలందుకుంటున్న సమ్మక్క, సారలమ్మలకు అక్షరాంజలి ఘటిస్తూ తెలంగాణా సంస్కృతికి అద్దంపడుతూ 535మంది కవులు, కవయిత్రులు రచనలతో రూపొందించిన 'ఆత్మగౌరవ ప్రతీక' ఒక అపూర్వ సంకలమని ప్రశంసించారు.



మేడారం ప్రధాన వీధుల్లో భక్తుల బారులు

భక్తులతో మేడారం కిటకిట



క్యూలైన్‌లో భక్తుల తాకిడి

మేడారం, ఫిబ్రవరి 21 (ఆంధ్యజ్యోతి): మేడారం శిగాలూగుతోంది. భక్తి పారవశ్యంతో తడిసి ముద్దవుతోంది. అడవిపల్లె ఆధ్యాత్మిక శిఖరమై మెరిసిపోతోంది. సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల, జంపన్న, నాగులమ్మ దేవతలు మేడారంలోని గద్దెల వద్దకు చేరుకోవడంతో నాలుగు రోజుల మహాజాతర బుధవారం ప్రారంభమైంది. దేవతల దర్శనానికి భక్తులు వరదలా పోటెత్తుతున్నారు. తల్లుల గద్దె వద్ద ఇసుకవేస్తే రాలనంత జనం వస్తున్నారు. చాంతాడంతా క్యూలో భక్తులు బారులు తీరి నొల్చొని ఉండడం కనిపిస్తోంది. వన దేవతలను దర్శించుకోవడానికి మూడు నుంచి నాలుగు గంటల సమయం పడుతోంది.

పలచగా మొదలై.. వనమంతా జనమై...

మేడారం జాతరకు భక్తులు అశేషంగా తరలివస్తున్నారు. నెల రోజుల నుంచి భక్తులు ముందస్తు మొక్కులు చెల్లించుకుంటూ రావడంతో బుధవారం ఉదయం భక్తుల సంఖ్య కాస్త పలుచగా కనిపించింది. అయితే సమయం గడుస్తున్న కొద్దీ భక్తులు పోటెత్తడంతో గద్దెల ప్రాంగణం ఇసుకేస్తే రాలనంతగా కిక్కిరిసిపోయింది. క్రమంగా మధ్యాహ్ననికి కనుచూపు మేరంతా భక్తులతో కిటకిటలాడింది. బుధవారం సాయంత్రం సారలమ్మ గద్దెలపైకి వచ్చిన తరువాత భక్తుల తాకిడి మరింత పెరిగింది. ఇప్పటికే 70 నుంచి 80 లక్షల మంది భక్తులు తల్లులను దర్శించుకున్నట్లు అధికారులు అంచనా వేస్తుండగా రాను న్న రెండు రోజులలో అంతే సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం లేకపోలేదు.

క్యూలైన్లో ఒత్తిడి

మేడారంలో క్యూలైన్‌లో భక్తుల తాకిడి పెరిగిపోతోంది. క్యూలైన్‌లో నిలుచున్నవారు ఒత్తిడికి తట్టుకోలేక అస్వస్తతకు గురవుతున్నారు. బుధవారం పెద్దపెల్లికి చెందిన మ ల్లయ్య గిరి రాజు అనే వ్యక్తి క్యూలైన్‌లో గుండెనొప్పితో శ్వాస ఆడక ఇబ్బందులు పడుతుండడంతో గుర్తించిన రెస్క్యూ సిబ్బంది ఆయనను వెంటనే క్యూలైన్ నుంచి బ యటకు తీసుకువచ్చారు. కృత్రిమ శ్వాస అందించి వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. క్యూలైన్లో ఆరోగ్య సమస్యలు తలెత్తినవారికి సింగరేణి రెస్క్యూ టీమ్ ఆస్పత్రికి తరలిస్తున్నారు. రోగులకు సకాలంలో వైద్యసేవ లు అందిస్తున్నారు. అమ్మవారి గెద్దల వద్ద రెవెన్యూ, దేవాదాయ శాఖ, పోలీసులు, అగ్నిమాపక, సింగరేణి, రెస్క్యూ, ట్రాన్స్‌కో, పంచాయతీరాజ్ అధికారులు మూడు షిఫ్టుల్లో పనిచేస్తున్నారు. గద్దె పరిసరాల్లో 40 మంది సభ్యులతో కూడిన రెస్క్యూ టీంలు పని చేస్తున్నాయి.

ఘర్షణలు జరగకుండా చూడాలి

- ములుగు ఎస్పీ గౌష్ ఆలం



మేడారంలో సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎస్పీ

మేడారం, ఫిబ్రవరి 21: మేడారం మహా జాతరలో తొక్కిసలాటలు, ఘర్షణలు జరగకుండా చూడాలని ములుగు జిల్లా ఎస్పీ గాష్ ఆలం పోలీస్ సిబ్బందకి సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ నియంత్రణకు వ్యాపారులు, భక్తులు సహకరించాలని కోరారు. బుధవారం ఆయన మహాజాతరలో కలియతిరిగారు. ఐటీడీఏ కార్యాలయం, 30పడకల ఆస్పత్రి పరిసర ప్రాంతాల్లో రోడ్డు పక్కన ఉన్న దుకాణాలను సిబ్బందితో తొలగించారు. గద్దెల పరిసర ప్రాంతాల్లో వాహనాలు నిలపవద్దని, భక్తులు ప్రశాంత వాతావరణంలో మొక్కులు చెల్లించుకునేలా ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు.

భక్తులతో జంపన్నవాగు, తాత్కాలిక గుడారాలతో నిండిన మేడారం పరిసరాలు



పుణ్యస్నానాల హోరు

మేడారం జాతరలో జంపన్న వాగు జనసంద్రంగా మారుతోంది. లక్షల మంది భక్తులతో జంపన్నవాగు కిటకిటలాడుతోంది. బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ కింద కొందరుస్నానాలు చేస్తుండగా వాగునీటిలో మూడు మునకలు వేసి తలారా పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఇక్కడే కొలువైన జంపన్న గద్దెకు తొట్టెలు, ముడుపులు కట్టి కొబ్బరికాయలు కొడుతున్నారు. కడుపు పండాలని, వ్యాధులు నయం కావాలని భక్తులు వరం పడుతున్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో సతమతమవుతున్న భక్తులు సైతం జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేస్తే నయమవుతుందనే ఆశతో వస్తున్నారు. కాగా, జంపన్నవాగు అంటేనే శివసత్తుల పూనకాలకు నెలవు. మేడారం జాతరలో శివసత్తులు శివాలెత్తుతున్నారు. ఆడ,మగ, చిన్నా, పెద్దా అనే తారతమ్యం లేకుండా అనేక మంది శివసత్తులు జంపన్నవాగు పొడవునా పూనకాలతో తన్మయత్వం చెందుతున్నారు. సంతానం లేని మహిళలు జంపన్నవాగులో వరం పడుతూ తమకు సంతానం కలగాలని వేడుకుంటున్నారు.







జన సంద్రం.. మేడారం..

- లక్షలాదిగా తరలివచ్చిన భక్త జనం
- కిటకిటలాడుతున్న జాతర ప్రాంగణం
- సారలమ్మ రాకతో మొదలైన మహాజాతర
- ప్రశాంతంగా ముగిసిన తొలి ఘట్టం

హనుమకొండ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి) : జనం.. జనం ప్రభంజనం. ఎటు చూసినా భక్త జన ప్రవాహం. అన్ని దారులు మేడారం వైపే.. పలు మార్గాల గుండా లక్షలాదిమంది భక్తులు మేడారానికి పోటెత్తుతున్నారు. బుధవారం రాత్రి వరకు మేడారం జాతర ప్రాంగణం పూర్తిగా నిండిపోయింది. ఎటుచూసినా భక్తులు విడిది చేసిన తాత్కాలిక గుడారాలే. ఏ రోడ్డు చూసినా భక్తులతో నిండి కిటకిటలాడుతున్న దృశ్యాలే. జాతరకు ఇప్పటికే కోటిమంది వరకు భక్తులు వచ్చినట్టు ప్రాథమిక అంచనా. గురువారం సాయంత్రానికి మరో 50లక్షల మంది వరకు రావొచ్చునని భావిస్తున్నారు. నెలరోజులుగా మేడారానికి వచ్చి ముందే మొక్కులు చెల్లించుకున్న భక్తులు కాక వీరు అదనమని చెబుతున్నారు.

మేడారంలో బుధవారం ఉదయం వరకు జనం పలుచగానే కనిపించినప్పటికీ సారలమ్మ వచ్చే వేళ సాయంత్రానికి ఒక్కసారిగా వారి తాకిడి పెరిగింది. జాతర నలువైపుల నుంచి ప్రవాహంలా భక్తులు తరలివస్తుండడంతో పోలీసులు మరింత అప్రమత్తం అయ్యారు. మేడారంలోకి ప్రవేశించే అన్ని మార్గాల వద్ద మోహరించిన పోలీసులు ప్రవేటు వాహనాలను అక్కడే నిలిపివేశారు. ప్రత్యేక పాస్‌లు ఉన్న కొన్ని వాహనాలను, మేడారంలో డ్యూటీ పడిన అధికారులు ప్రయాణించే వాహనాలు, పోలీసు వాహనాలు మినహా వేటిని లోపలికి అనుమతించడం లేదు. దీంతో ప్రైవేటు వాహనంలో వచ్చిన వారంతా మేడారానికి ఐదు కిలో మీటర్ల దూరానే తమ వాహనాలను పార్కింగ్ చేసి అక్కడి నుంచి మూటాముల్లెలతో కాలినడకన మేడారానికి చేరుకుంటున్నారు. అక్కడి నుంచి మేడారం వరకు ఆర్టీసీ ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించినట్టు చెబుతున్నప్పటికీ అట్లాంటిదేవి కనిపించలేదు. ఆటోలను సైతం పోలీసులు తిరగనివ్వలేదు. దీంతో ప్రైవేటు వాహనాల్లో వచ్చిన భక్తులు నానా తంటాలు పడాల్సివస్తోంది. 50శాతం మంది భక్తులు ఆర్టీసీ బస్సుల్లో మేడారం చేరుకుంటుండగా మిగతా 50శాతం మంది భక్తులు ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు, డీసీఎంలు, లారీలు, కార్లు, ఆటోలు తదితర వాహనాల్లో వస్తున్నారు. వీరందరినీ మేడారానికి దూరంగా పోలీసులు నిలిపివేయడంతో ఇబ్బందులు పడక తప్పడం లేదు. బస్‌స్టాండ్ మేడారం గద్దెలకు కిలోమీటరు దూరంలోనే ఉండడంతో ఆర్టీసీ బస్సుల్లో వచ్చిన వారికి పెద్దగా ఇబ్బంది కావడం లేదు. కానీ ప్రైవేటు వాహనదారులే నానా తంటాలు పడాల్సి వస్తోంది. ప్రైవేటు వాహనాలను అనుమతిచ్చినట్లయితే మేడారంలో రద్దీ పెరిగి ట్రాఫిక్ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉండడంతో పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నారు.

దూరప్రాంతాల నుంచి..

తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. జాతర సమయంలోనే సమ్మక్క, సారలమ్మలను దర్శించుకోవాలని తపించే లక్షల మంది మంగళవారం నుంచి మేడారం బాటపట్టారు. వాహనాలు, బస్సులు, ఎడ్ల బండ్లలో తరలివచ్చి మేడారం చుట్టుపక్కల విడిది చేశారు. దీంతో మేడారానికి ఎటు చూసినా 20 కి.మీ. వరకు భక్తుల సందోహమే కనిపిస్తోంది. వనం అంతా జనమైంది.







జంపన్నవాగు నుంచి గద్దెల దారిలో భక్తజనం , మహిళ భక్తిపారవశ్యం



ఆదివాసీ ఇలవేల్పుల సమ్మేళనం

ఆదివాసీ చేనేత సమ్మేళనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క

- ప్రారంభించిన మంత్రి సీతక్క

మేడారం, ఫిబ్రవరి 21: మహాజాతర సందర్భంగా మేడారం ఆదివాసీ మ్యూజియం ఆవరణంలో బుధవారం ఆదివాసీ ఇలవేల్పుల సమ్మేళనాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదివాసీ తెగలకు చెందిన ఇంటి ఇలవేల్పులను ఆదివాసీ మ్యూజియంలో ఏర్పాటు చేసిన సమ్మేళనంలో ప్రతిష్ఠించి భక్తులు దర్శించుకునేలా ఏర్పాట్లను చేశామన్నారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే భక్తకోటికి సమ్మక్క, సారలమ్మలతో పాటుగా ఆదివాసీ తెగలకు చెందిన ఇంటి ఇలవేల్పు దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఐటీడీఏ ఆధ్వర్యంలో చేపట్టగా పెసా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్, మ్యూజియం అసిస్టెంట్ క్యూరేటర్ కురుసం రవి పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. భక్తులకు సౌకర్యాలతో పాటు ఆదివాసీ ఇలవేల్పుల దర్శనాలు కూడా అందుబాటులో ఉన్నాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో అంకిత్, ఆదివాసీ పూజారులు, వడ్డెలు, తలపతులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన చేనేత వస్త్ర సమ్మేళనం

మేడారంలో ట్రైబల్ ఆర్ట్స్, ట్రైబల్ హ్యాండ్లూమ్స్ హ్యాండీ క్రాఫ్ట్స్ ఏర్పాటు చేశామని మంత్రి సీతక్క తెలిపారు. మహాజాతర సందర్భంగా మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మేడారం వచ్చే భక్తులను ఆకట్టుకునేలా దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాలకు చెందిన 20 మంది ట్రైబల్ కళాకారులు తయారు చేసిన దుస్తులు, వస్తువులను అమ్మకానికి సిద్ధంగా ఉంచామన్నారు.

గ్రామదేవతలకు ఆదివాసీ సంప్రదాయ పూజలు

మేడారం గ్రామ పంచాయతీలోని గ్రామ దేవతలకు ఆదివాసీ పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. సంప్రదాయ బద్ధంగా డోలు, వాయిద్యాలతో మహాజాతర మొదటి ఘట్టాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోశమ్మ, మైసమ్మ, బొడ్రాయిలను శుద్ధి చేసి పసుపు, కుంకుమ, పూలతో అలంకరించి దీపధూప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి సీతక్కతో కలిసి గద్దెలకు చేరుకుని పసుపు, కుంకుమ, చీరె, సారె, కొబ్బరికాయ, బెల్లం, దీపధూప, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. మహాజాతరకు అంకురార్పణ చేశారు.



ఆర్టీసీ బసుల్లో 2.50 లక్షల మంది రాక

మేడారం బృందం, ఫిబ్రవరి 21: మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సుల్లో భక్తులు పెద్ద సంఖ్యలో మేడారం చేరుకుంటున్నారు. ఈ నెల 18వ తేదీ నుంచి మేడారానికి ఆర్టీసీ సేవలు ప్రారంభించగా ఇప్పటివరకు సుమారుగా 2.50లక్షలమంది భక్తులు మేడారానికి ప్రయాణించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి సుమారు 4వేల బస్సులను మేడారానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేయగా, బుధవారం నుంచి భక్తుల రద్దీ పెరిగింది. భక్తులకు ఇబ్బందులు కలగకుండా తాత్కాలిక బస్‌స్టేషన్‌ను ప్రారంభించిన అధికారులు.. 72 పాయింట్లను ఏర్పాటు చేశారు. ప్రతీ పాయింట్‌లో ఒక్కొక్క సీసీ కెమెరాను ఏర్పాటుచేసి భక్తుల రద్దీని నియంత్రణ చేయడంతోపాటు బస్సులకు సంబంధించిన సమాచారాన్ని ప్రయాణికులకు అందజేస్తూ ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు.

40శాతం దాటిన మహాలక్ష్మి టికెట్లు

మహాలక్ష్మీ పథకం పేరిట ఆర్టీసీ బస్సుల్లో మహిళలు మేడారానికి పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన మహిళల సంఖ్య 40 శాతానికి మించి ఉన్నట్లు ఆర్టీసీ అధికారుల చెబుతున్నారు. బుధవారం జాతరలో ప్రధాన ఘట్టం ప్రారంభం కావడంతో మేడారానికి ఆర్టీసీ బస్సుల్లో వచ్చే మహిళల సంఖ్య మరింత పెరగనుంది.

జాతరపై డేగకళ్ల నిఘా..

- రంగంలోకి ఇంటెలిజెన్స్ అధికారులు

మేడారం, ఫిబ్రవరి 21: మేడారం.. ఇదో మూడు రోజుల మహానగరం. వనదేవతలు సమ్మక్క, సారలమ్మలను దర్శించకునేందుకు కోట్లాది మంది భక్తులు వివిధ ప్రాంతాల నుంచి వస్తున్నారు. పొరుగున ఉన్న ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుంచి గిరిజనులు అధిక సంఖ్యలో వస్తుంటారు. అయితే భక్తుల మాటున మావోయిస్టులు మేడారంలో భవజాల వ్యాప్తి కోసం ప్రయత్నిస్తున్నారన్న అనుమానంతో పోలీసులు డేగ కళ్లతో శోధిస్తున్నారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తుల కదలికలపై కన్నేసి ఉంచుతున్నారు. యేటా మేడారం జాతరలో పోలీసులు ఎంత పకడ్బందీగా ఏర్పాట్లు చేసినా నక్సల్స్, వారి సానుభూతిపారులు తమ పని కానేచ్చేస్తుండటంతో ఈ దఫా స్పెషల్ బ్రాంచి పోలీసులతో పాటు కేంద్ర, రాష్ట్ర ఇంటలీజెన్సీ వర్గాలు స్వయంగా రంగంలోకి దిగాయి. జాతరకు వీవీఐపీలు కూడా వస్తున్నందున ముందస్తు భద్రత చర్యలలో భాగంగా 2 డాగ్ స్కాడ్ బృందాలను ఆరు ప్రాంతాలలో మోహరించారు. వీఐపీలకు నక్సల్స్ నుంచి ముప్పు వాటిల్లకుండా ప్రత్యేక కోఆర్డినేషన్ బృందాలను ఏర్పాటు చేశారు. బుధవారం వందలాది మంది ఇంటటిజెన్స్ సిబ్బంది జాతరలోని కీలక ప్రాంతాలలో భక్తుల కదలికలపై నిఘా పెట్టారు.

జాతరలో దొంగల చేతివాటం

- పలుచోట్ల చోరీలు.. ఆరు చైన్‌స్నాచింగ్‌లు
- దొంగతనం ఎక్కడ జరిగినా పోలీస్‌స్టేషన్‌కే..
- ఇబ్బందులు పడుతున్న బాధితులు

మేడారం, ఫిబ్రవరి 21: మేడారం మహాజాతరలో దొంగలు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. బుధవారం సారలమ్మ తల్లి గద్దెకు చేరుకోకముందే జంపన్న వాగు, గద్దెల ప్రాంగణంలో చోరీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. కొందరు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఇందులో ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వడ్డెర బస్తీకి చెందిన ముగ్గురు పురుషులు, నలుగురు మహిళలను మేడారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇంకా బుధవారం ఉదయం గద్దెల ప్రాంగణంలో పర్సులు, బంగారం దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులను అక్కడ విధులు నిర్వహించే సిబ్బంది అదుపులోకి తీసుకుని ములుగు సీసీఎస్ పోలీసులకు అప్పగించారు.

ఎక్కడ చోరీ జరిగినా మేడారం పీఎస్‌కే..

మేడారంలో ఎక్కడ దొంగతనం జరిగినా బాధితులను మేడారం పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. దీంతో బాధితులు స్టేషన్ అడ్రస్ తెలియక పోవడంతో జాతరలో ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఎక్కడ చోరీ జరిగినా గద్దెల ముందు భాగంలో ఉన్న ఐటీడీఏ అతిథి గృహం సమీపంలో ఉన్న భవనంలో పోలీస్ అవుట్ పోస్టు అందుబాటులో ఉండేది. చోరీల బారిన పడిన బాధితులు అక్కడికి చేరుకొని సీసీఎస్ పోలీసులకు సమస్యను చెప్పుకునేది. జాతరలో పట్టుకున్న దొంగలను సైతం అవుట్ పోస్టులో ఉంచి విచారణ అనంతరం తాడ్వాయి, ములుగు పీఎస్‌లకు తరలించేది. కానీ, ఈయేడాది అవుట్ పోస్టులను అక్కడి నుంచి ఎత్తివేయడం, మేడారం పీఎస్ దూరం అవ్వడంతో బాధితులు ఇబ్బందులు పడుతున్నారు.

జాడలేని పోలీసులు

రోజుకు పదుల సంఖ్యలో చోరీలు జరిగినా బాధితుల గోడును పట్టించుకునేందుకు మేడారం పీఎస్‌లో పోలీసులు ఒక్కరు కూడా అందుబాటులో లేకపోవడం గమనార్హం. బుధవారం జంపన్న వాగు ప్రాంతంలో హైదరాబాద్‌కు చెందిన యాదమ్మ అనే వృద్ధురాలి మెడలోని 3 తులాల బంగారం చోరీకి గురి కాగా, వారు స్థానికంగా విధులు నిర్వహిస్తున్న పోలీసులను సంప్రదించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలని పోలీసులు సూచించారు. దీంతో బాధితురాలు ఆమె కుమారుడు జంపన్న వాగు నుంచి మేడారం పీఎస్‌కు కాలినడకన వచ్చి ఫిర్యాదు చేశారు. కాగా, అక్కడ వారి గోడు వినేందుకు పోలీసు ఆఫీసర్లు ఎవరూ లేకపోవడంతో నిరాశ చెందారు. ఎక్కడ చోరీ జరిగినా పోలీసులు వెంటనే స్పందించే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322. ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు నం.1) M/s. లక్ష్మీ వెంకటేశ్వర కాటన్ ఇండస్ట్రీస్, గొర్రెకుంట గ్రామం, గీసుకొండ మండలం, వరంగల్ మరియు M/s. లక్ష్మీ వెంకటేశ్వర కాటన్ ఇండస్ట్రీస్, నం. 46/3/15/1, మెయిన్ రోడ్, బాలాజీ నగర్ మెయిన్ రోడ్, ఎనుమాముల, వరంగల్ - 506 006, నం.2) శ్రీ పత్రి కిషోర్ కుమార్ తండ్రి పత్రి చిన్న కొమ్మలు, ఇం.నం. 46-3-4, బాలాజీ నగర్, ఎనుమాముల, న్యూ గ్రెయిన్ మార్కెట్ రోడ్, వరంగల్ మరియు శ్రీ పత్రి కిషోర్ కుమార్ తండ్రి పత్రి చిన్న కొమ్మలు, నం. 46/3/15/1, మెయిన్ రోడ్, బాలాజీ నగర్ మెయిన్ రోడ్, ఎనుమాముల, వరంగల్ - 506 006, నం.3) శ్రీమతి పత్రి రమాదేవి, భర్త పత్రి కిషోర్ కుమార్, ఇం.నం. 46-3-4, బాలాజీ నగర్, ఎనుమాముల, న్యూ గ్రెయిన్ మార్కెట్ రోడ్, వరంగల్, నం.4) M/s. శివశక్తి కాటన్ జిన్నింగ్ ఇండస్ట్రీస్ ప్రాతినిధ్యం వహించు భాగస్వాములు 1) శ్రీమతి పి. లక్ష్మి మరియు 2) శ్రీ పి. చిన్న కొమ్మలు, ఇం.నం. 46-03-15/2, బాలాజీ నగర్, వరంగల్, నం. 5) శ్రీమతి పి. లక్ష్మి భర్త పి.చిన్న కొమ్మలు, ఇం.నం. 46-03-15/2, బాలాజీ నగర్, వరంగల్, నం.6) శ్రీ పి.చిన్న కొమ్మలు, తండ్రి నరసయ్య, ఇం.నం. 46-03-15/2, బాలాజీ నగర్, వరంగల్ మరియు శ్రీ పి. చిన్న కొమ్మలు తండ్రి నరసయ్య, ఇం.నం. 3-15/1, ఎనుమాముల, బాలాజీ నగర్, వరంగల్-506006, నం.7) M/s. S.S. కాటన్ ఇండస్ట్రీస్, ఇం.నం. 46-03-15/2, బాలాజీ నగర్, ఎనుమాముల, వరంగల్-506006 నుండి 18.02.2024 నాటికి రూ.9,79,85,402/-(రూపాయలు తొమ్మిది కోట్ల డెబ్బై తొమ్మిది లక్షల ఎనభై ఐదు వేల నాలుగు వందల రెండు మాత్రమే) మరియు బ్యాంకిచే 19.02.2024 నుండి మరియు చార్జి చేయబడే వడ్డీలతో కలుపుకొని ఇతర ఖర్చులు, ఏదేని ఇతర బకాయిలు కలుపుకొని రాబట్టుకొనుటకు SARFAESI చట్టం 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) & 9 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ కు తనఖా పెట్టబడిన ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంక్‌కు తనఖా పెట్టబడిన స్థిరాస్తులు

షెడ్యూలు-A : (శ్రీ పత్రి కిషోర్ కుమార్ తండ్రి పత్రి చిన్న కొమ్మలుకు చెందిన ఆస్తి)
వరంగల్ సబ్ రిజిస్ట్రార్ (ఫోర్ట్) మరియు వరంగల్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు వరంగల్‌లోని వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధులలోని,వరంగల్ జిల్లా, గీసుగొండ మండలం,గొర్రెకుంట గ్రామం వద్ద గల మొత్తం ఎ.0.18 గుంటలు, సర్వే నం.192/B3 లో ఎ.0.08 గుంటలు మరియు సర్వే నం.192/B1/2 లో ఎ.0.04 గుంటలు, సర్వే నం.193/K లో ఎ.0.03 గుంటలు, సర్వే నం.193/J లో ఎ.0.03 గుంటల విస్తీర్ణం కలిగిన భూముల ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: బి.కొమురయ్య వ్యవసాయ భూమి, పశ్చిమం: రామ్‌రెడ్డి మరియు ఇతరుల వ్యవసాయ భూమి, ఉత్తరం: పి.నరసింహస్వామి వ్యవసాయ భూమి, దక్షిణం: బి.వీరయ్య వ్యవసాయ భూమి.

రిజర్వు ధర: రూ. 1,20,00,000/- (రూపాయలు ఒక కోటి ఇరవై లక్షలు మాత్రమే)

షెడ్యూలు-B: (శ్రీ పి.చిన్న కొమ్మలు తండ్రి నరసయ్యకు చెందిన ఆస్తి)
వరంగల్ సబ్ రిజిస్ట్రార్ (ఫోర్ట్) మరియు వరంగల్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు వరంగల్‌లోని వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధులలోని,వరంగల్ జిల్లా, గీసుగొండ మండలం,గొర్రెకుంట గ్రామం వద్ద గల మొత్తం ఎ.1.18 గుంటలు, సర్వే నం.192/B3 లో ఎ.0.10 గుంటలు మరియు సర్వే నం.192/B1/2 లో ఎ.0.05 గుంటలు, సర్వే నం.193/K లో ఎ.0.21 గుంటలు, సర్వే నం.193/J లో ఎ.0.22 గుంటల విస్తీర్ణం కలిగిన భూముల ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: అల్లం కొర్నెల్ రెడ్డి వ్యవసాయ భూమి, పశ్చిమం:శివ శక్తి కాటన్ జిన్నింగ్ ఇండస్ట్రీస్ వ్యవసాయ భూమి, ఉత్తరం: 30 అ.ల వెడల్పు రోడ్, దక్షిణం: పత్రి పెద్ద కొమ్మలు వ్యవసాయ భూమి.

రిజర్వు ధర: రూ. 1,65,00,000/- (రూపాయలు ఒక కోటి అరవై ఐదు లక్షలు మాత్రమే)

షెడ్యూలు-D : (శ్రీ పి.చిన్న కొమ్మలు తండ్రి నరసయ్యకు చెందిన ఆస్తి)
వరంగల్ సబ్‌రిజిస్ట్రార్ (రూరల్) మరియు వరంగల్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు వరంగల్‌లో వరంగల్ మహా నగర పాలక సంస్థ, వరంగల్ జిల్లా, హన్మకొండ మండలం, ఎనుమాముల గ్రామపంచాయతీ బోర్డులోని ఎనుమాముల గ్రామం వద్ద గల సర్వే నం.120/A మొత్తంలోని 1,007 చ.గజాలు లేదా 841.85 చ.మీటర్లు విస్తీర్ణం కలిగిన ఖాళీ ప్లాట్. సరిహద్దులు: తూర్పు: 40 అ.ల రోడ్, పశ్చిమం: 40 అ.ల రోడ్, ఉత్తరం: పి.రాజమౌళి భూమి, దక్షిణం: బి.లింగమూర్తి భూమి.

రిజర్వు ధర: రూ. 60,00,000/- (రూపాయలు అరవై లక్షలు మాత్రమే)

షెడ్యూలు-G: (శ్రీ పి.చిన్న కొమ్మలు తండ్రి నరసయ్యకు చెందిన ఆస్తి)
వరంగల్ సబ్ రిజిస్ట్రార్ (రూరల్) మరియు వరంగల్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు వరంగల్ పురపాలక సంస్థ పరిధులలోని, వరంగల్ జిల్లా, హన్మకొండ మండలం, ఎనుమాముల గ్రామం వద్ద గల సర్వే నం.138/సి లోని 257.57 చ.గజాలు లేదా 215.35 చ.మీటర్లు విస్తీర్ణం కలిగిన ఖాళీ ప్లాట్ నం.17. సరిహద్దులు: తూర్పు: ఎం.మల్లయ్య ఖాళీ స్థలం, పశ్చిమం: బి.సత్యనారాయణ ఖాళీ స్థలం, ఉత్తరం: 30 అ.ల వెడల్పు రోడ్, దక్షిణం: జి.రామస్వామి ఖాళీ స్థలం.

రిజర్వు ధర: రూ. 33,00,000/- (రూపాయలు ముప్పై మూడు లక్షలు మాత్రమే)

షెడ్యూలు-I (శ్రీ పి.చిన్న కొమ్మలు తండ్రి నరసయ్యకు చెందిన ఆస్తి)
వరంగల్ సబ్ రిజిస్ట్రార్ (రూరల్) మరియు వరంగల్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు వరంగల్ జిల్లా, హన్మకొండ మండలం, ఎనుమాముల గ్రామం వద్ద గల గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తులు,546 చ.అ.లు (ఒక్కొక్కటి) ప్లింత్ ఏరియాతో 100.50 చ.గజాలు లేదా 84.02 చ.మీటర్లు విస్తీర్ణం కలిగిన G.P.H నం.3-79 (పాత), 3-15 (నూతన)కి అనుగుణంగా నూతన జి.పి. నం.3-15/1 కలిగిన ఆర్‌సిసి భవనం. సరిహద్దులు:తూర్పు: ఎ.బాబూరావు ఇం.నం.3-16, పశ్చిమం: పి.పెద్ద కొమ్మలు ఇం.నం.3-15 భాగం, ఉత్తరం: 15 అ.ల వెడల్పు రోడ్,దక్షిణం: మొగిలిచర్ల రోడ్.

రిజర్వు ధర: రూ. 45,00,000/- (రూపాయలు నలభై ఐదు లక్షలు మాత్రమే)

షెడ్యూలు-K: (M/s. శివ శక్తి కాటన్ జిన్నింగ్ ఇండస్ట్రీస్‌కు చెందిన ఆస్తి)
వరంగల్ సబ్ రిజిస్ట్రార్ (ఫోర్ట్) మరియు వరంగల్ జిల్లా రిజిస్ట్రేషన్ మరియు వరంగల్ మహానగర పురపాలక సంస్థ , వరంగల్ జిల్లా, గీసుగొండ మండలం, గొర్రెకుంటగ్రామం వద్ద గల మొత్తం ఎ.1.15 గుంటలు సర్వే నం.192/B3 లో ఎ.0.17 గుంటలు మరియు సర్వే నం.192/B1/2 లో ఎ.0.10 గుంటలు, సర్వే నం.193/K లో ఎ.0.14 గుంటలు, సర్వే నంబర్లు 193/J లోని ఎ.0.14 గుంటలు విస్తీర్ణం కలిగిన భూముల ఆస్తి యావత్తు. సరిహద్దులు : తూర్పు: పత్రి చిన్న కొమ్మలు వ్యవసాయ భూమి, పశ్చిమం: రామ్ రెడ్డి మరియు ఇతరుల వ్యవసాయ భూమి, ఉత్తరం: 30 అ.ల వెడల్పు రోడ్, దక్షిణం: శివజ్యోతి కాటన్ ఇండస్ట్రీస్ వ్యవసాయ భూమి.

రిజర్వు ధర: రూ. 2,00,00,000/- (రూపాయలు రెండు కోట్లు మాత్రమే)

రీ-వేలం వివరాలు	
రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
12-03-2024	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, వరంగల్ శాఖ, నం.9-10-2, జె.పి.ఎన్.రోడ్, వరంగల్ - 506002. టెలిఫోన్‌నం.0870-2421124, సెల్ నం.9347205227

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, వరంగల్ శాఖ, నం.9-10-2, జె.పి.ఎన్.రోడ్, వరంగల్ - 506002 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్డను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.ల లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లో నిర్దిష్టపరచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్డను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్‌నం.0870-2421124, సెల్ నం.9347205227 లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా","అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.02.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్డను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 20.02.2024 అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287
టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

సారలమ్మ కొలువుదీరే..


సారలమ్మను గద్దెపై ప్రతిష్ఠిస్తున్న పూజారి

మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 21: మొగుళ్లపల్లి-ములకలపల్లి గ్రామాల మధ్య వాగొడ్డున సమ్మక్క, సారలమ్మ జాతర బుధవారం ప్రారంభమైంది. మేడారం నుంచి వచ్చిన పూజారులు గిరిజన సంప్రదాయం ప్రకారం డప్పుచప్పుళ్ల మధ్య సారలమ్మను తీసుకొచ్చి గద్దెపై ప్రతిష్ఠించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై పూజలు నిర్వహించారు. జాతర జెండాను ఎగురవేసి రిబ్బన్ కట్ చేశారు. అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. రెండేళ్లకోసారి జరిగే సమ్మక్క, సారలమ్మ జాతరను రెండు గ్రామాల ప్రజలు, జాతర నిర్వహణ కమిటీ, పార్టీలకతీతంగా నాయకులు సమన్వయంగా సక్సెస్ చేయాలని కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాతర కమిటీతోపాటు అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి జాతరకు హాజరై వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు.

నేడు సాయంత్రం సమ్మక్కతల్లి రాక

జాతరలో భాగంగా గురువారం సాయంత్రం పూజారి గట్టయ్య డప్పుచప్పుళ్ల మధ్య సమ్మక్కతల్లిని కుంకుమ భరిణె రూపంలో తీసుకొచ్చి గద్దెపై ప్రతిష్ఠించను న్నట్లు జాతర కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవంలో మండల స్పెషలా ఫీసర్ సునీత, ఎంపీడీవో జయశ్రీ, తహసీ ల్దార్ సునీత, పీహెచ్‌సీ డాక్టర్ నాగరాణి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమార స్వామి, నాయకులు ఎర్రబెల్లి పున్నంచందర్, దండ వెంకటేశ్వర్‌రెడ్డి, తక్కళ్లపల్లి రాజు, నడిగోటి రాము, పులి మహేందర్‌రెడ్డి, వీరారెడ్డి, ఎమ్డీ.రఫి, బండి సుదర్శన్, మండ రవి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిలో..


సారలమ్మను గద్దెల వద్దకు తీసుకొస్తున్న పూజారులు

రేగొండ, ఫిబ్రవరి 21: మండలంలోని తిరుమలగిరి శివారులో మినీ మేడారం జాతర బుధవారం ఘనంగా ప్రారంభమైంది. తొలిరోజు సారలమ్మ తల్లిని పూజారులు గద్దెల పైకి వేడుకగా తీసుకొచ్చారు. గిరిజన సంప్రదాయంలో పూజలు చేసి సారక్క తల్లిని జెండాగుట్ట నుంచి గద్దెల పైకి చేర్చారు. ఈ సందర్భగా గద్దెల ప్రాంగణంలో పూనకాలతో భక్తి పారవశ్యంతో నిండిపోయింది. అనంతరం జాతర చైర్మన్ పర్ల శ్రీనుతోపాటు భక్తులు పూజలు చేసి మొక్కులు సమర్పించారు.

పూరేడుగుట్టలో గద్దెకు చేరిన సారలమ్మ

చిట్యాల, ఫిబ్రవరి 21: మండలంలోని వెంచరామి శివారు పూరేడుగుట్ట మినీ జాతర బుధవారం వైభవంగా ప్రారంభమైంది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దపెల్లి జిల్లా ఒడెడు గ్రామం నుంచి సారలమ్మను పూజారి సార్ల ఓదెలు కుంకుమ భరిణితో డప్పు వాయిద్యాల నడుమ సాయంత్రం పూరేడుగుట్ట జాతర ప్రాంగణంలోని గద్దెపైకి చేర్చారు. పూరేడుగుట్టపై నుంచి సమ్మక్క గురువారం గద్దెపైకి చేరుకుంటుంది. పూజారులు గొగ్గల ప్రవీణ్, కొత్తపెల్లి సాంబయ్య, పోలం నర్సయ్య సమ్మక్కను గద్దెకు చేర్చుటలో కీలకంగా వ్యవహరించనున్నారు. శుక్రవారం అమ్మవార్లు గద్దెల వద్ద భక్తులు మొక్కులు చెల్లించుకోనున్నారు. ఈనెల 24న వనదేవతలు తిరిగి వనప్రవేశం చేయనున్నారు.

బస్ సర్వీసు ప్రారంభం

భూపాలపల్లి నుంచి అందుకుతండా మీదుగా ప్రత్యేక బస్ సర్వీసును ఎమ్మెల్యే జాతర ప్రాంగణంలో ప్రారంభించారు. రూ. 4లక్షలతో ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లకు స్విచ్చాన్ చేశారు. ఈ కార్యక్రమాల్లో మినీ జాతర ఉత్సవ కమిటీ సభ్యులు మల్లారపు మురళి, గుర్రం రజిత, మేకల తిరుపతి, పోలం స్వామి, కొత్తపెల్లి జగ్గయ్య, మేకల శ్రావణ్, జడ్పీసీఈవో విజయలక్ష్మి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మధువంశీకృష్ణ, మండల అధ్యక్ష, కార్యదర్శులు గూట్ల తిరుపతి, గడ్డం కొమురయ్య, కోఆప్షన్ సభ్యుడు రాజ్‌మహ్మద్, నాయకులు శంకర్, రాయకొమ్ము, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతరలు

కాటారం, ఫిబ్రవరి 21: మండలంలో సమ్మక్క, సారలమ్మ జాతరలు బుధవారం ఘనంగా జరిగాయి. దామెరకుంట, గంగారం, పోతుల్వాయి, దేవరాంపల్లి, వీరాపూర్, మేడిపల్లి, చింతకాని తదితర గ్రామాల్లో నిర్వాహకులు, భక్తులు అడవికి వెళ్లి తల్లులకు ప్రతీకమైన చెప్పుకునే కంకవనాన్ని తెచ్చి డప్పు చప్పుళ్ల, శివసత్తుల పూనకాల మధ్య సారలమ్మ గద్దెపై ప్రతిష్ఠించారు. అమ్మవార్లకు ఒడి బియ్యంతో పాటు కానుకలతో మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామాల్లో జాతరలో పాల్గొన్న అనంతరం పలువురు తమ ఎత్తు బెల్లం(బంగారం)ను సమర్పించడానికి మేడారం మహాజాతరకు తరలివె ళ్లారు. చిన్నపెద్ద తేడా లేకుండా మొక్కుకున్న వారు బెల్లంతో తులాభారం వేసి ఇరుగుపొరుగు వారికి, బంధువులకు ప్రసాదంగా అందిస్తున్నారు.


మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

మినీ మేడారం అభివృద్ధి పనులకు శంకుస్థాపన

భూపాలపల్లిటౌన్, ఫిబ్రవరి 21: భూపాలపల్లి మండల పరిధి కమలాపూర్ గ్రామ సమీపంలోని మినీ మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర ప్రాంగణంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు బుధవారం శంకుస్థాపన చేశారు. రూ.16లక్షలు మంజూరు కాగా విద్యుదీకరణ, స్థలం చదును చేయడం, మొరం రోడ్డు వేయడం, చుట్టూ కంచె వేయడం తదితర పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంకరి రాంచంద్రయ్య, ఎంపీటీసీ సముద్రాల దీప శ్రీనివాస్, తోట సంతోష్, రంజిత్, చందు, శ్రీనివాస్, పూజారి సారయ్య, లచ్చిమల్లు తదితరులు పాల్గొన్నారు.


గట్టమ్మతల్లిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్న భక్తులు

గట్టమ్మతల్లికి భక్తుల మొక్కులు

ములుగు కలెక్టరేట్, ఫిబ్రవరి 21: మేడారం సమ్మక్క, సారలమ్మ మహాజాతర ప్రారంభం కావడంతో ములుగులోని గట్టమ్మతల్లి దేవాలయం వద్ద భక్తుల తాకిడి పెరిగింది. బుధవారం వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దసం ఖ్యలో గట్టమ్మతల్లిని దర్శించుకుని పసుపు,కుంకుమలు, కొబ్బరికాయలు సమర్పించుకుని తమ ప్రయాణం సాఫీగా జరగాలని వేడుకుంటూ పూజలు నిర్వహించారు. దీంతో దేవాలయం ఆవరణ భక్తులతో కిక్కిరిసిపోయింది. అదే విధంగా దేవాలయం ఆవరణలో ఉన్న సమ్మక్క, సారలమ్మ గద్దెలను దర్శించుకుని పూజలు నిర్వహించారు. కాగా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది.

ఆర్టీసీ బస్సు.. టిప్పర్ ఢీ

ఆరుగురికి గాయాలు • మేడారం వెళ్తుండగా ప్రమాదం


కాటారం మండలంలో ధ్వంసమైన బస్సు, టిప్పర్

కాటారం, ఫిబ్రవరి 21: మేడారం మహాజాతరకు బయల్దేరిన ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఎదురెదురుగా ఢీకొనడంతో ఆరుగురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన భూపాలపల్లి జిల్లా కాటారం మండలం మేడిపల్లి సమీపంలోని అటవీ ప్రాంతంలో జాతీయరహదారి 353 (సీ) వద్ద బుధవారం జరిగింది. కాటారం ఎస్సై అభినవ్ తెలిపిన వివరాల ప్రకారం..

కామారెడ్డి ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు మంచిర్యాల నుంచి 49 మందితో భక్తులతో మేడారం బయల్దేరింది. ఇద్దరు డ్రైవర్లు విధుల్లో ఉన్నారు. ఎం.డి.ఇస్మాయిల్ బస్సు నడిపిస్తుండగా డ్రైవర్‌గా ఎం.ఎం.అలీ స్టెపిన్‌తోపాటు కండ క్టర్ బాలయ్య ఉన్నా రు. జాతీయ రహదారిపై మేడిపల్లి అటవీ ప్రాంతం మీదుగా బస్సు మేడారం వెళ్తుం డగా భూపాలపల్లి నుంచి తాడిచర్లకు బొగ్గు లోడ్ కోసం వస్తున్న టిప్పర్ ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో బస్సు, టిప్పర్ ముందు భాగాలు ధ్వంసమయ్యాయి. టిప్పర్ డ్రైవర్ అర్షద్, బస్సు నడుపుతున్న డ్రైవర్ ఇస్మాయిల్‌తో పాటు స్టెపిన్ డ్రైవర్ ఎం.ఎం.అలీ, కండక్టర్ బాలయ్య తీవ్రంగా గాయపడ్డారు. జాత రకు వెళ్లే భక్తుల్లో సాయి కుమార్, సుజాతకు స్వల్ప గాయాలయ్యాయి. దీంతో క్షత గాత్రులను పోలీసు లు భూపా లపల్లి వంద ఎడకల ఆస్పత్రికి తరలిం చారు. బస్సు కండక్టర్ బాలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై తెలిపారు.


గాయాలతో కేబిన్‌లో స్పృహతప్పిన టిప్పర్ డ్రైవర్

వాహనం బోల్తాపడి ముగ్గురికి గాయాలు

మహాముత్తారం, ఫిబ్రవరి 21: మేడారం మహాజాతరకు వెళ్లి తిరిగి వస్తున్న భక్తుల వాహనం బోల్తాప డి ముగ్గురు గాయపడిన సంఘ టన భూపాలపల్లి జిల్లా మహాము త్తారం మండలంలో బుధవారం చోటుచేసు కుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామానికి చెందిన 15 మంది భక్తులు ఓ వాహనంలో మేడారానికి వెళ్లారు. తిరుగుప్రయాణంలో యామన్ పల్లి-నిమ్మగూడెం గ్రామాల మధ్య వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో వాహ నంలో ఉన్న తిరుపతి, లక్ష్మి, రుక్కమ్మకు గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి చేరు కున్న ఎస్సై సుధాకర్ క్షతగాత్రులను భూపా లపల్లి వంద పడకల ఆస్పత్రికి తరలించారు.


బోల్తా పడిన వాహనం

గాయపడిన తిరుపతి

ఔదార్యాన్ని చాటుకున్న సీఐ

గర్భిణిని పోలీసు వాహనంలో ఆస్పత్రికి తరలింపు


పోలీసు వాహనంలో గర్భిణిని ఎక్కించుకుంటున్న సీఐ నరేష్ కుమార్

భూపాలపల్లిటౌన్, ఫిబ్రవరి 21: విధి నిర్వహణలో ఉన్న ఓ పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఔదార్యాన్ని చాటుకున్నారు. పని ఒత్తిడిలోనూ తన కర్తవ్యాన్ని నిర్వర్తించారు. గర్భిణిని ఆస్పత్రికి తన వాహనంలో సకాలంలో పంపించి మన్ననలు పొందారు.

భూపాలపల్లి మండలంలోని కమలాపూర్ క్రాస్ నుంచి అటవీ గ్రామాల మీదుగా రెండు దారులు ఆజంనగర్, దూదేకులపల్లి ఉంటాయి. దూదెకులపల్లి మీదుగా ములుగు, భూపాలపల్లి జిల్లాల పోలీసులు యంత్రాంగం సమ్మక్క, సారలమ్మ జాతర నేపథ్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా వన్‌వేను ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి మేడారానికి చేరిన భక్తులు కరీంనగర్, మంచిర్యాల, గోదావరిఖని, బెల్లంపల్లి, మహారాష్ట్ర ప్రాంతాలకు వెళ్లడానికి వీలుగా భూపాలపల్లి దూదెకులపల్లి మీదుగా వన్‌వే చేశారు. ఈ క్రమంలో మేడారం నుంచి వచ్చే వాహనాలు మినహా ఆ ప్రాంతంలోని తొమ్మిది గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో మండలంలోని చికెనెపల్లి గ్రామానికి చెందిన గర్భవతి బొడ్డు సమత భూపాలపల్లిలోని ఆస్పత్రి రావడానికి రోడ్డుపై వచ్చింది. గంటసేపు అయినా వాహనాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందిపడింది. అటువైపు తనిఖీలకు వెళ్లిన సీఐ నరేష్‌కుమార్ అది గమనించారు. వాహనం కోసం వేచి చూస్తూ తీవ్ర అసౌకర్యానికి గురవుతున్న సమతను పోలీసు వాహనంలో భూపాలపల్లి ఏరియా ఆస్పత్రికి పంపారు. సీఐ ఔదార్యాన్ని చూసి అక్కడున్న వారు అభినందించారు.

మహారాష్ట్ర టు మేడారం.. వయా కాటారం

వందలాది వాహనాల్లో తరలిన వేలాది మంది భక్తులు



మేడారం వెళ్తున్న మహారాష్ట్ర భక్తుల వాహనాలు

కాటారం, ఫిబ్రవరి 21: మేడారం మహాజాతరకు సరిహద్దు రాష్ట్రమైన మహారాష్ట్రలోని పలు ప్రాంతాలకు చెందిన భక్తులు మంగళవారం రాత్రి, బుధవారం భారీగా తరలివెళ్లారు. వందలాది వాహనాల్లో వేలాది మంది ప్రజలు జీపులు, కార్లు, వ్యాన్లు, ప్రైవేట్ బస్సుల్లో పిల్లాపాపలతో కలిసి జాతరకు బయల్దేరారు.

కాళేశ్వరం వద్ద అంతర్రాష్ట్ర వంతెనపై నుంచి వాహనాల్లో వచ్చి కాటారం-మేడారం రోడ్డు మీదుగా జాతరకు వెళ్తున్నారు. 60 కిలోమీటర్ల మేర ఉన్న కాటారం-మేడారం రహదారిపై మహారాష్ట్ర వాహనాలతో పాటు వందలాది స్థానిక వాహనాలు బారులు తీరాయి. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా ప్రజలు విశ్వాసంతో కొలిచే సమ్మక్క, సారక్క తల్లుల వద్దకు వెళ్లడానికి మూట ముల్లె సర్దుకుని భక్తులు బయల్దేరి వెళ్తున్నారు.

అటవీ ప్రాంత ప్రజలకు ఇబ్బందులు

భూపాలపల్లిటౌన్, ఫిబ్రవరి 21: సమ్మక్క, సారమ్మల జాతర నేపథ్యంలో వన్‌వే చేయడంతో అటవీ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నెల 21 నుంచి మొదలైన జాతర 24 వరకు కొనసాగుతుంది. ఈ క్రమంలో భూపాలపల్లి మండలంలోని కమలాపూర్ క్రాస్ నుంచి దూదెకులపల్లి మీదుగా మేడారం జాతరకు వెళ్లే రోడ్డును వన్‌వే చేశారు. అది కూడా మేడారం నుంచి వచ్చే భక్తులకు మాత్రమే బయటకు వెళ్లడానికి ఏర్పాట్లు చేశారు. దీంతో మండలంలోని కమలాపూర్, రాంపూర్, చికెనెపల్లి, గొల్లబుద్దారం, దూదెకులపల్లి, నందిగామ, పందిపంపుల, నాగారం, పంబాపూర్, రాజీవ్‌నగర్, ఆజంనగర్ తదితర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో బయటి నుంచి వాహనాలను లోపలికి వెళ్లడానికి పోలీసులు అనుమతించడం లేదు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పైగా అత్యవసరంగా ఆస్పత్రికి వెళ్లాలంటే కూడా వాహనాలు లేక వెళ్లలేని దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



WANTED

★ Wanted Office Girl, GNM's & Aaya. Balaji Hospital, Opp : Ram Laxman Theater, SVN Raod, Warangal. Cont : 9849070601, 8328267339, 9700334443.
AJW-16890

బిల్డింగ్ కిరాయికి ఇవ్వబడును

★ HNK గోపాల్‌పూర్ కల్లు మండవ దగ్గర మేయిన్ రోడ్ 6950 Sft. గల బిల్డింగ్ సెల్లార్, లిఫ్ట్, కమర్షియల్, బ్యాంకులకు, హాస్పిటల్స్‌కి, కాలేజీలకి కిరాయికి ఇవ్వబడును. సంప్ర॥ 9866037006
AJW-177959

TO-LET

★ 1-1-13/1 చైతన్యపురి కాలనీ మేయిన్ రోడ్, Opp : NIT పెట్రోల్ పంప్ 2 షట్టర్స్ డాక్టర్స్, బిజినెస్, షాప్స్‌కు అనుకూలమైన 350 Sft షట్టర్స్ కిరాయికి ఇవ్వబడును. సంప్ర॥ 7093873666
AJW-177961

HONDA ACTIVA FOR SALE

★ Honda Activa, 4G, 2018 Model, Good Condition గలది అమ్మబడును. 16,000 కి.మీ. తిరిగినది, ధర కేవలం రూ॥ 50,000/-. సంప్ర॥ 8179520013
AJW-159703

KUDA LAYOUT PLOTS FOR SALE

★ ఓగ్లాపూర్ నుండి తక్కలపాడు 80 ఫీట్ల రోడ్డుకు అనుకొని North & East 155 గజాల ప్లాటు అమ్మబడును. 1 గజం 9,999/- ఆఫర్. రిజిస్ట్రేషన్ ఫ్రీ. సంప్ర॥ సిరి - 6301613156
AJW-177958

PLOTS FOR SALE

★ మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు 2 వేలకు 1 గజం భూమి యాదగిరిగుట్ట @ ఆలేరు జీడికల్లు రామాలయం - ప్రసిద్ధ శివాలయం దగ్గర్లో స్పాట్ రిజిస్ట్రేషన్, 100% వాస్తు. సంప్ర॥ 9030769178
AJW-177947

LAYOUT PLOT FOR SALE

★ మడికొండ, కమిల్ హోమ్స్ వందు ప్లాట్ నెం. 668 గలది 267 చ॥గ॥ల కుడా లేఅవుట్ ప్లాటు అమ్మబడును. గజం ధర కేవలం రూ॥ 25,000/-. సంప్ర॥ 8179520013
AJW-159702

ఇంటి స్థలం

★ ఈ రోజే ఇల్లు కొట్టుకోవచ్చు - కాటేజ్ / గెస్టుహౌజ్ / కొరకు 1 గజం రూ॥ 3000/- మాత్రమే. నేషనల్ హైవే (వరంగల్)కు 2 కి.మీ., యాదగిరి గుట్ట 4 కి.మీ., ఇండ్ల మధ్యలో. లిమిటెడ్ ప్లాట్లు. సంప్ర॥ ఎ. ప్రవలిక - 9581478475
AJW-177948

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవీటీ

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
8341725534
వరంగల్
9985406505
9985406150
జనగామ
9866431354
మహబూబాబాద్
9849814336
భూపాలపల్లి
9985401232
తొర్రూర్
9985408003
పరకాల
9985411677
నర్సంపేట
9985418040

కానిస్టేబుళ్లకు ఆధునిక పద్ధతుల్లో తర్ఫీదు ఇవ్వాలి

రాచకొండ పోలీసు కమిషనర్ తరుణ్ జోషి

మామునూరు, ఫిబ్రవరి 21: ఆధునిక పద్ధతుల్లో ట్రైనీ పోలీసు కానిస్టేబుళ్లకు శిక్షణ ఇవ్వాలని హైదరాబాద్ రాచకొండ పోలీసు కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి సూచించారు. మామునూరు టీఎస్ఎస్‌పీ ఫోర్త్ బెటాలియన్ కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో 300 మంది ఏఆర్ ట్రైనీ కానిస్టేబుళ్లకు 9నెలల శిక్షణను బుధవారం తరుణ్ జోషి ప్రారంభించారు. ఈ సందర్భంగా శిక్షణార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మారుతున్న సమాజ మార్పుకు అనుగుణంగా పోలీసులకు శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. సమాజంలోని సవాళ్లను ఎదుర్కొనేలా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతీ పోలీసు శిక్షణలో తర్ఫీదు పొంది సమాజానికి సేవ చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు. సమాజంలో ప్రజల ధన, మాన ప్రాణాలు రక్షించడమే పోలీసుల కర్తవ్యంగా భావించాలని పేర్కొన్నారు. పోలీసుశాఖలో విధి నిర్వహణ ప్రమాణాలను పెంపొందించేలా శిక్షణలో ట్రైనీ పోలీసు క్రమశిక్షణతో వ్యవహరించాలని తరుణ్ జోషి వెల్లడించారు. ఫోర్త్ బెటాలియన్ కమాండెంట్ శివ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ట్రైనీ కానిస్టేబుళ్లకు అన్ని రకాల వసతులు కల్పించామన్నారు. కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్లు శ్రీనివాస్‌రావు, రాంబాబు, ఆర్ఐలు శోభన్, వెంకటేశ్వర్లు, చంద్రన్న, రాజ్‌కుమార్, అశోక్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తరుణ్ జోషి

నేడు మహిళా కానిస్టేబుళ్లకు శిక్షణ ప్రారంభం

మామునూరు పోలీసు శిక్షణ కళాశాలలో గురువారం 999 మంది సివిల్ మహిళా పోలీసు కానిస్టేబుళ్లకు 9 నెలల శిక్షణ ప్రారంభం కానున్నట్లు పోలీసు శిక్షణ కళాశాల శిక్షణ ఇన్‌చార్జి డీఎస్పీ రమేష్ తెలిపారు. పోలీసు శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ ప్రారంభోత్సవానికి రాష్ట్ర పోలీసు శాఖ ఆపరేషన్స్ విభాగం అడిషనల్ డీజీపీ విజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నట్లు డీఎస్పీ వివరించారు.

ఏఎంసీలకు కొత్త పాలకవర్గాలు

ఏఎంసీలకు కొత్త పాలకవర్గాలు

త్వరలో నియామకానికి ప్రభుత్వం కసరత్తు

ఎన్నికల కోడ్ వచ్చేలోపు పూర్తికి ప్రయత్నాలు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 17 మార్కెట్ కమిటీలకు రిజర్వేషన్లు

వరంగల్‌టౌన్, ఫిబ్రవరి 21: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలకవర్గాలు ఇటీవల రద్దయిన క్రమంలో.. ఆ కమిటీలకు త్వరలోనే కొత్త పాలకవర్గాలను నియమించేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేని చోట ఇన్‌చార్జ్ మంత్రులు సిఫార్సులు చేసిన వారిని నియమించనున్నారు. దీంతో ఆశావహులు ఎమ్మెల్యేలు, మంత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 17 వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉండగా.. రిజర్వేషన్ల ప్రకారం పాలకవర్గాలను నియమించనున్నారు. అయితే పార్లమెంట్ ఎన్నికల కోడ్ వచ్చేలోపే వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలను నియమించేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు సాగుతున్నాయి. ఎమ్మెల్యేలు, మంత్రులు వారి నియోజకవర్గాల పరిధిలోని మార్కెట్ కమిటీల నియామకం విషయంలో త్వరితగతిన చర్యలుతీసుకుని నియమిస్తే షెడ్యూల్ వెలుబడే లోగా ప్రక్రియ పూర్తవుతుంది. లేదంటే పార్లమెంట్ ఎన్నికల తర్వాతే నియమకాలు జరుగుతాయి.

మార్గదర్శకాలు ఇవే..

తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులు, పశుగణాభివృద్ధి మార్కెట్ చట్టం 1966 సెక్షన్ 5(1), ప్రభుత్వ నోటిఫికేషన్ ప్రకారం ప్రతీ మార్కెట్ కమిటీ 18 మంది సభ్యులతో పాలకవర్గం ఏర్పాటవుతుంది. ఇందులో 12మంది రైతులుంటారు. మార్కెట్ కమిటీ పరిధిలోని సన్నకారు రైతులు, ఇతర వ్యవసాయ ఉత్పత్తిదారులుంటారు.

పశుగణం, పశుగణం ఉత్పత్తిదారులు(వీరిలో కనీసం ఐదుగురు సభ్యులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు, మహిళలు ఉంటారు) కమిటీలో లైసెన్సు పొందిన వ్యాపారులిద్దరు, ఎక్స్ అఫిషియో సభ్యులు నలుగురు ఉంటారు. అందులో మార్కెట్ పరిధిలోని పీఏసీఎస్ లేదా సహకార మార్కెటింగ్ సంఘాల నుంచి ఒకరు ఉంటారు. జిల్లా మార్కెటింగ్‌శాఖ అధికారి, జిల్లా వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్య శాఖల అధికారుల్లో ఒకరు సభ్యులుగా ఉంటారు. మార్కెట్ కమిటీ పరిధిలోని మునిసిపల్ చైర్మన్ లేదా గ్రామ సర్పంచ్‌లో ఎవరో ఒకరు సభ్యులుగా ఉంటారు.

మార్కెట్ చైర్మన్‌ను 12 మంది రైతులలో ఒకరిని ఎన్నుకుంటారు. వైస్ చైర్మన్‌ను లైసెన్సు ట్రేడర్స్ నుంచి లేదా రైతు సభ్యుల నుంచి నియమించుకుంటారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మార్కెట్ల రిజర్వేషన్లు..

ఏనుమాముల(వరంగల్)- ఎస్సీ మహిళ, నర్సంపేట-బీసీ, నెక్కొండ- ఓసీ, వర్ధన్నపేట-ఎస్సీ, పరకాల-ఓసీ, ఆత్మకూరు-ఓసీ మహిళ, ములుగు-ఎస్టీ, కాటారం- ఎస్సీ మహిళ- భూపాలపల్లి-బీసీ జనరల్, చిట్యాల- ఓసీ మహిళ, మహబూబాబాద్-ఎస్టీ, కేసముద్రం- ఓసీ, తొర్రూరు-ఓసీ, జనగామ- బీసీ జనరల్, స్టేషన్‌ఘన్‌పూర్- ఓసీ జనరల్, కొడకండ్ల- ఎస్సీ మహిళ, పాలకుర్తి-ఓసీ జనరల్

వైద్య సిబ్బందే

ఆరోగ్య తెలంగాణ నిర్మాతలు

• ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లిటౌన్, ఫిబ్రవరి 21: ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి వైద్య సిబ్బందే అసలైన నిర్మాతలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. పట్టణంలోని వంద పడకల ఆస్పత్రిలో నియామకమైన 203 మంది వైద్య సిబ్బందితో కలెక్టర్ భవేష్‌మిశ్రా అధ్యక్షతన సమీక్ష సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యశాఖలో స్టాఫ్ నర్సుల సేవలు ఎంతో విలువైనవని అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అధిగమించి నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగావకాశాలు కల్పిస్తోందని తెలిపారు. వైద్య శాఖలో పెద్దఎత్తున నియామకాలు చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఆస్పత్రులు పేదల దేవాలయాలని అన్నారు. వైద్య సేవల్లో సిబ్బంది ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. కలెక్టర్ భవేష్‌మిశ్రా మాట్లాడుతూ పేదలకు వైద్య సేవలందించడం అదృష్టంగా భావించాలని అన్నారు. మారుమూల గ్రామాల నుంచి వైద్యం కోసం వచ్చే ప్రజలను గౌరవించాలని అన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం కృషి చేయాలని సూచించారు. ఆస్పత్రిలో వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ఒక బోరు వేస్తామని అన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా సోలార్ ప్లాంటును ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ నవీన్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బస్సు పాయింట్ల వద్ద వైద్య శిబిరాలు

మంగపేట, ఫిబ్రవరి 21: మేడారం మహాజాతరకు తరలి వెళ్లే భక్తుల కోసం మండలంలోని బ్రాహ్మణపల్లి, చుంచుపల్లి, మంగపేటలో ఆర్టీసీ బస్ పాయింట్ల వద్ద ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. మంగపేట బస్ పాయింటట్‌వద్ద 90 మంది, చుంచుపల్లి వద్ద 50, బ్రాహ్మణపల్లి పాయింట్ వద్ద 70 మంది భక్తులకు బుధవారం వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. సీహెచ్‌వో సత్యావతి, హెచ్ఈవో అబ్బాస్, హెచ్‌వీ గంగమ్మ మాట్లాడుతూ జాతర ముగిసే వరకు రెండు షిఫ్టుల్లో ఈ సేవలు అందిస్తామన్నారు. ఒక్కోక్క శిబిరం వద్ద 10 మంది వైద్య సిబ్బంది ఉంటున్నారని తెలిపారు.. ఈ శిబిరాల్లో ఎల్టీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జంపన్న వాగులో జన సంద్రం

భక్తుల పుణ్యస్నానాలతో జంపన్నవాగు పులకించిపోయింది. బుధవారం తండోపతండాలుగా తరలిరావడంతో వాగుపరిసరాలు జనసంద్రంలా కనిపించాయి. సుమారు రెండు నెలల నుంచి భక్తులు ముందస్తు మొక్కులు చెల్లిస్తున్నప్పటికీ వస్తూనే ఉన్నారు.

- మేడారం బృందం



జంపన్నవాగులో స్నానం ఆచరించేందుకు వచ్చిన భక్తులు



జంపన్నవాగులో మేకతో మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

తల్లులకు యాట మొక్కులు

కోరిన వరాల్చిన తల్లులకు భక్తులు యాటతో మొక్కులు చెల్లించడం ఆనవాయితీ. ఈ మేరకు బుధవారం జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు యాటలు, కోళ్లను బలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. తమను సల్లంగా చూస్తే వచ్చే జాతరకు మళ్లీ యాటతో వస్తామని వేడుకున్నారు.

- మేడారం బృందం

దొంగ దొరికె.. బ్యాగు పాయే..

మేడారం బృందం, ఫిబ్రవరి 21: మేడారం మహాజాతరలో దొంగల బీభత్సం పెరిగి పోతోంది. జంపన్నవాగు సమీపంలో స్నానాలకు వచ్చిన భక్తులను ఆసరాగా చేసుకొని దొరికింది దొరికినట్లు దోచుకెళుతున్నారు. ఎంత నిఘా ఉన్నప్పటికీ వారి చర్యలు తగ్గడం లేదు. బుధవారం సాయంత్రం వరంగల్‌కు చెందిన లక్ష్మి కుటుంబ సభ్యులతో కలిసి స్నానమాచరించేందుకు వచ్చింది. గట్టు మీద బ్యాగు పెట్టి కుటుంబ సభ్యులంతా ఒకేసారి స్నానం చేస్తున్న క్రమంలో ఒక మైనర్ బాలుడు బ్యాగ్ పట్టుకొని పరుగులుతీశాడు. అతని వెంట మరో ఇద్దరు మహిళలు పరుగెత్తారు. ఈక్రమంలో పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులు వెంబడించగా ఇద్దరు మహిళలు పట్టుబడ్డారు. కాగా బ్యాగుతో బాలుడు ఉడాయించాడు. పట్టుబడిన మహిళలు ఆబాలుడికి మాకు ఎలాంటి సంబంధం లేదని బుకాయిస్తున్నారు. వారిని పోలీసులు విచారిస్తున్నారు. అయితే బ్యాగులో రెండు ఐ ఫోన్‌లు, రూ.35 వేల నగదు, దుస్తులు ఉన్నట్లు బాధితులు తెలిపారు.



పోలీసులు విచారిస్తున్న మహిళలు

ఆరోగ్యం జాగ్రత్త..

మహాజాతర ప్రారంభం కాకముందే భక్తులు, పోలీస్ సిబ్బంది అస్వస్థత చెందుతున్నారు. జ్వరం, వాంతులు, విరోచనాలతో ఆస్పత్రుల పాలవుతున్నారు. ఇప్పటికే 9,695 మంది వైద్య శిబిరాల్లో చికిత్స పొందారు. బుధవారం ఉదయం 8 గంటల వరకు 849 మంది జ్వరంతో, 679 మంది గాయాలతో ఆస్పత్రిలో చేరారు. 526 మంది గుండె సంబంధిత సమస్యతో చికిత్స పొందారు. తేలు కాటుతో 15 మంది, కుక్క, కోతుల దాడిలో గాయపడిన 10 మందికి చికిత్స అందించినట్లు ములుగు జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య తెలిపారు. జాతరలో ప్రజలు రోగాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

- మేడారం బృందం




మేడారం 30 పడకల ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులు






















గద్దెపైకి సారలమ్మ



(మొదటి పేజీ తరువాయి)

కడతారు. శక్తిపీఠాన్ని ఎర్రమన్నుతో అలికి ముగ్గులు వేస్తారు. పూజారులు అడవికి వెళ్లి వెదురు వనం, అడెరాలు తెచ్చి గద్దెపై నిలుపుతారు. ఆడెరాలను పసుపు, కుంకుమతో అలంకరిస్తారు. సాయంత్రం ప్రధాన పూజారి కొక్కెర కృష్ణయ్య నేతృత్వంలో పూజారుల బృందం చిలుకల గుట్ట సమీపంలోకి వెళతారు. అక్కడి నుంచి గుట్టపైకి ప్రధాన పూజారి ఒక్కరే వెళతారు. అక్కడ ఉన్న సమక్క రూపమైన కుంకుమ భరిణ, ఇతర పూజా సామగ్రిని శుద్ధి చేసి కృష్ణయ్య ప్రత్యేక పూజలను నిర్వహిస్తారు. ఈ పూజాతంతు అంతా గోప్యంగా జరుగుతుంది. ఆ తర్వాత పూజారి తల్లి స్వరూపాన్ని తీసుకొని కిందకు వస్తున్నట్టు సంకేతం ఇస్తారు. తల్లిని తీసుకొని ఆయన కిందకు దిగగానే అక్కడ మంత్రులు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులు.. సమ్మక్కకు స్వాగతం పలుకుతారు. సమ్మక్క తల్లికి గౌరవ సూచకంగా ఎస్పీ గాల్లో మూడు రౌండ్లు తుపాకీని పేల్చుతారు. గుట్టపై నుంచి సమ్మక్క కిందకు ఏతెంచే వరకు గుట్ట కింద ఆదివాసీ కళాకారులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇస్తారు. డోలు వాయిద్యాలతో నృత్యాలు చేస్తారు. ఆట పాటలతో అలరిస్తారు. పూజారులు సమ్మక్క తల్లితో కిందకు దిగిన తర్వాత అత్యంత వేగంగా మేడారం గద్దెవైపు కదులుతారు. దారి పొడవునా భక్తులు బారులుతీరి నిల్చుంటారు. మంగళహారతులు పడతారు. కోళ్లు, గొర్రెలను బలిస్తారు. వీలైనంత మేరకు రాత్రి 9-10 గంటల మధ్య సమ్మక్కను గద్దెపైకి పూజారులు తీసుకువచ్చేలా జిల్లా యంత్రాంగం ప్రయత్నాలు చేస్తోంది. సమ్మక్క గద్దెపైకి చేరుకోవడంతో జాతర మరో స్థాయికి చేరుతుంది.

ఐదు కి.మీ నడుచుకుంటూ మేడారానికి..

మేడారం జాతర కోసం పార్కింగ్ స్థలాల దాకా వచ్చే భక్తులకు అక్కడి నుంచి ఇబ్బందులెదురవుతున్నాయి. అక్కడి నుంచి మేడారానికి ఐదు కిలోమీటర్ల దూరం!! ఆర్టీసీ బస్సులు, కార్లు, వ్యాన్లు, జీపులు, బైక్‌ల వంటి ప్రైవేటు వాహనాలను పార్కింగ్ స్థలాల వరకే పోలీసులు అనుమతిస్తున్నారు. అక్కడి నుంచి లోపలికి బస్సులు సహా ఏ వాహనాలను అనుమతించకపోవడంతో భక్తులు మూటాముల్లె నెత్తిన పెట్టుకొని ఐదు కిలోమీటర్ల దూరం నడుచుకుంటూనే వెళుతున్నారు. అయితే పార్కింగ్ స్థలాల నుంచి భక్తులను ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా చేర్చుతామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించినప్పటికీ అది అమలు కావడం లేదు. బుధవారం ఉదయం వరకు జనం పలుచగానే కనిపించినప్పటికీ సారలమ్మ వచ్చే వేళ సాయంత్రానికి ఒక్కసారిగా జనం తాకిడి పెరిగింది. జాతర నలువైపుల నుంచి ప్రవాహంలా భక్తులు తరలివస్తుండటంతో పోలీసులు మరింత అప్రమత్తం అయ్యారు. మేడారంలోకి ప్రవేశించే అన్ని మార్గాల వద్ద మోహరించిన పోలీసులు ప్రవేటు వాహనాలను అక్కడే నిలిపివేశారు. ప్రత్యేక పాస్‌లు ఉన్న వాహనాలనే లోపలికి అనుమతించారు. అయితే ప్రత్యేక వాహనాలేవీ ఏర్పాటు చేయకుండా భక్తులను మరీ ఐదు కిలోమీటర్ల మేర నడిపించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

జ్వరం, తేలు, కుక్క కాట్లతో... కోతుల దాడితో

మేడారం మహాజాతర జాతరలో భక్తులకు తీవ్ర ఇబ్బందులు, అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయి. భక్తుల్లో కొందరు వాంతులు, విరేచనాలతో ఆస్పత్రుల పాలవుతున్నారు. ఇప్పటికే మేడారం 30పడకల ఆస్పత్రితో పాటు జాతర పరిసరాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాల్లో 9,695మంది చికిత్స పొందినట్లు అధికారులు తెలిపారు. బుధవారం 30పడకల ఆస్పత్రిలో 2,079మంది చికిత్స పొందారని వెల్లడించారు. ఉదయం 8 గంటల వరకు 849మంది జ్వరంతో, 679 మంది గాయాలతో శిబిరాల్లో చేరారు. 526 మంది గుండె సంబంధసమస్యలతో చికిత్స పొందారు. తేలు కాటుతో 15 మంది, కుక్కలు, కోతుల దాడిలో గాయపడిన 10 మందికి చికిత్స అందించినట్లు ములుగు జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య తెలిపారు.





అక్కడ బెల్లమే బంగారం!

సమ్మక్కసారలమ్మలకు నైవేద్యంగా బెల్లం.. టన్నులకొద్దీ బెల్లం ఉన్నా

మేడారం మహా జాతర

వరంగల్, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): మేడారం జాతరలో బెల్లాన్ని బంగారం అని పిలుస్తారు. ఇక్కడ ప్రసాదం కూడా బెల్లమే. ఒకానొక సందర్భంలో మేడారంవైపు వచ్చిన కొందరు సంపన్నులు సమ్మక్కను దర్శించుకుని మొక్కులు చెల్లించారు. వారి కోర్కెలు నెరవేరడంతో మళ్లీ రెండేళ్ల తరువాత జాతరకు వచ్చి స్వర్ణాభరణాలు, విలువైన కానుకలు సమర్పించారట. దాన్ని చూసిన ఓ నిరుపేద భక్తుడు 'మా ఇష్టదైవమైన నీకు ఏమీ సమర్పించుకోలేకపోతున్నాం.. బతుకే బరువైన మేం అంత బంగారం ఎక్కిడి నుంచి తీసుకురావాలి? నీ అనుగ్రహం ఎలా పొందాలమ్మా' అంటూ సమ్మక్కను వేడుకొని కన్నీళ్లు పెట్టుకున్నాడట. దీంతో సమ్మక్క ఆ భక్తుడికి రాత్రి కలలో కనిపించి 'బిడ్డా... నీ దగ్గరున్న బెల్లమిస్తే చాలు.. బంగారం ఇచ్చినట్లే.. బెల్లాన్ని నైవేద్యంగా పెడితే నీ కోర్కెలు తీరుస్తా' అని చెప్పిందట. దీంతో ఆ పేదవాడు నిలువెత్తు బెల్లాన్ని తూకం వేసి తల్లికి సమర్పించుకున్నాడని, ఆ తర్వాత ఆ పేదవాడి కష్టాలు తీరాయని చెబుతుంటారు. ఇక అప్పటి నుంచి సమ్మక్క, సారలక్కలకు బెల్లాన్ని నైవేద్యంగా సమర్పిస్తే, తమ కోరికలు తీరుతాయని భక్తులు విశ్వసిస్తారు. అందుకే మేడారం జాతరలో గద్దెల వద్ద కిలోల కొద్దీ బంగారాన్ని (బెల్లం) తీసుకొచ్చి భక్తులు సమర్పిస్తుంటారు. తిరుగు ప్రయాణంలో మాత్రం గద్దెల వద్ద నుంచి చిటికెడు బెల్లం కావాలని పోటీపడతారు. ఒకానొక సందర్భంలో ఆ బెల్లం కోసం తొక్కిసలాట కూడా జరుగుతుంది. బెల్లం ఎక్కడుంటే అక్కడ ఈగలు చేరటం సాధారణం. మేడారంలో మాత్రం టన్నుల కొద్దీ బెల్లం ఉన్నా ఈగలు మాత్రం పెద్దగా రావు. క్యూ లైన్లలో గంటల తరబడి బెల్లం బుట్టలతో భక్తులు నిలబడి తల్లుల దర్శనానికి వేచి ఉన్న సమయంలోనూ బెల్లంపై ఈగలు వాలవు. ఇంత పెద్ద మొత్తంలో బెల్లం పోగవుతున్నా ఈగల చికాకు లేకపోవడానికి కారణం ఇక్కడ బెల్లం అమ్మవారి ప్రసాదం కావటమే అన్న విశ్వాసం భక్తుల్లో ఉంది. సమ్మక్క మహిమ వల్లే భక్తులు సమర్పించే బెల్లంపైకి ఈగలు వాలవని భక్తులు విశ్వసిస్తారు.



దివ్యౌషధం కూడా

మేడారం మహాజాతరకు శతాబ్దాల చరిత్ర ఉంది. కాకతీయుల కాలం నుంచే ఇది జరుగుతోంది. పూర్వం సుదూరాల నుంచి మైళ్లకొద్దీ ప్రయాణించి మేడారానికి చేరుకొని దాదాపు వారంరోజులు గడిపేవారు. ఈ క్రమంలో ఆకలైనప్పుడు త్వరితశక్తిని అందించే స్వభావం కలిగిన బెల్లం లేదా బెల్లం పానకంతో తయారుచేసే ఆహారపదార్థాలను తినేవారు.అలాగే జాతర సమయంలో ఎగిసిపడే దుమ్మూ, ధూళిని పీల్చడం ద్వారా శ్వాసకోశ ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండటంతో బెల్లం చప్పరించడం ద్వారా శ్వాసనాళాల్లోని సమస్యలను తొలగించవచ్చని నమ్మేవారు. దీంతో జాతరలో బెల్లమే ప్రసాదంగా మారిందని కథ కూడా ప్రాచుర్యంలో ఉంది.



పోరాట స్ఫూర్తికి నిదర్శనం సమ్మక్క సారలమ్మ: ప్రధాని

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి) : సమ్మక్క సారలమ్మ పోరాట స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం మేడారం మహా జాతర అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆదివాసీల అతిపెద్ద పండుగల్లో ఒకటైన మేడారం జాతర బుధవారం ప్రారంభమైన సందర్భంగా ట్విటర్ (ఎక్స్) వేదికగా భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనులు జరుపుకొనే అతిపెద్ద పండుగల్లో ఒకటైన ఈ మహాజాతర.. మన సాంస్కృతిక వారసత్వానికి స్ఫూర్తి అని అభివర్ణించారు. చైతన్య శక్తికి అద్దం పట్టే మహా వేడుక అని.. భక్తి, సంప్రదాయం, సామూహిక భావనల మహా సమ్మేళనం అని పేర్కొన్నారు. సమ్మక్క, సారలమ్మలకు ప్రణమిల్లి.. వారి ఐక్యత, పోరాట స్ఫూర్తిని స్మరించుకుందామని పిలుపునిచ్చారు.

అమ్మపై ప్రేమతో..


ఛాతిపై తల్లి చిత్రాన్ని పచ్చబొట్టుగా వేయించుకున్న రమేశ్

అమ్మపై ప్రేమతో ఛాతిపై పచ్చ బొట్టు వేయించుకున్నాడో భక్తుడు. హైదరాబాద్‌కు చెందిన రమేశ్ మేడారం దర్శనానికి వచ్చాడు. జంపన్నవాగు సమీపంలో పచ్చబొట్టు వేయించుకున్నాడు. తన ఛాతిపై అమ్మ చిత్రాన్ని ఎప్పటికీ గుర్తుండేలా పచ్చబొట్టు పొడిపించుకున్నానని, తనకు తండ్రి లేడని, తన తల్లే తనను పెంచి పోషించిందని, అందుకే పచ్చబొట్టు వేయించుకున్నానని చెప్పాడు.

- మేడారం బృందం



మేడారానికి తొలిసారి రాష్ట్రపతి రాక

మేడారం జాతరకు ప్రముఖులు రానున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గవర్నర్ తమిళిసై, సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం మేడారానికి వచ్చి వనదేవతలను దర్శించుకోనున్నారు. రాష్ట్రపతి ముర్ము ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు చేరుకొని, అక్కడి నుంచి సైనిక హెలికాప్టర్‌లో మేడారానికి వస్తారు. మేడారానికి ఓ రాష్ట్రపతి రానుండడం మహాజాతర చరిత్రలో ఇదేతొలిసారి. ఫలితంగా జాతర ప్రాశస్త్యం మరింత విస్తృతమవుతుందని భావిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా శుక్రవారమే మేడారానికి రానున్నారు. గద్దెల వద్ద తల్లులకు నిలువెత్తు బంగారం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సీఎం వెంట పలువురు మంత్రులు వచ్చే అవకాశం ఉంది. ఇక రెండేళ్ల క్రితం మేడారం జాతరకు విచ్చేసిన గవర్నర్ తమిళిసై ఈసారి కూడా వచ్చి వనదేవతలను దర్శించుకోనున్నారు. తల్లులను దర్శించుకునేందుకు గురువారం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మేడారానికి రానున్నారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అందుతున్న సౌకర్యాలపై కిషన్ రెడ్డి సమీక్ష చేస్తారు. కాగా మేడారాన్ని జాతీయ పండుగగా ప్రకటించాలన్న డిమాండ్ చాన్నాళ్లుగా ఉంది. అయితే మేడారం జాతరను జాతీయ పండుగగా ప్రకటించే విషయం ఆలోచిస్తామని తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ పేర్కొన్నారు ఈ క్రమంలో గురువారం ఈ విషయంలో కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేయొచ్చునన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



తప్పుడు ధ్రువీకరణ పత్రాలకు రూ.27 కోట్ల రుణం

పటాన్‌చెరు, ఫిబ్రవరి 21: తప్పుడు ధ్రువీకరణ పత్రాల ఆధారంగా రూ.27 కోట్ల రుణం జారీ చేసిన బ్యాంకు సిబ్బందిని రామచంద్రాపురం పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. రామచంద్రాపురం ఆంధ్రా బ్యాంక్ (ప్రస్తుతం యూనియన్ బ్యాంక్)లో 2016 వరకు మంజూరైన వ్యాపార రుణాలలో అవకతవకలు జరిగాయని అప్పట్లోనే బ్యాంక్ ఆడిటర్లు గుర్తించారు. ఈ మేరకు 2021లో బ్యాంక్ ఆడిటర్ల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. మొత్తం 17 కంపెనీలకు మంజూరు చేసిన రుణాల్లో సుమారు రూ.27 కోట్ల మేర అవతవకలు జరిగాయని పోలీసుల దర్యాప్తులో తేలింది. తప్పుడు ధ్రువీకరణ పత్రాలు, వ్యాపార ఫర్మ్‌లు, తనఖా పెట్టిన ఆస్తుల విలువను అధిక రెట్లు పెంచి ఇచ్చిన నకిలీ పత్రాల ఆధారంగా కోట్లాది రూపాయల రుణాలను మంజూరు చేశారు. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న బ్యాంకు సిబ్బంది, వాల్యువేటర్, లీగల్ అడ్వైజర్లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

కర్ణాటకలో కట్టే బ్యారేజీని అడ్డుకోవాలి

- లేకుంటే పాలమూరు జిల్లాకు నీటి కష్టాలు
- కాళేశ్వరంపై విష ప్రచారం తగదు: నిరంజన్

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): కర్ణాటకలోని రాయచూర్ జిల్లాలో మరో రిజర్వాయర్ నిర్మాణానికి అక్కడి ప్రభుత్వం సిద్ధమైందని దానిని తెలంగాణ ప్రభుత్వం అడ్డుకోవాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలసి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన వల్లే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు విషయంలో మోసం జరుగుతోందని నిరంజన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం మీద విష ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. కృష్ణా, తుంగభద్ర నదులే పాలమూరుకు జీవనాధారమని, 'పాలమూరు- రంగారెడ్డి'ని పూర్తి చేస్తే కొడంగల్, నారాయణపేటకు ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. కర్ణాటకలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న నేపథ్యంలో అక్కడి ప్రభుత్వంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కాంగ్రెస్ నాయకులను కోరారు. రాయచూర్‌లోని రిజర్వాయర్‌ను అడ్డుకోకపోతే పాలమూరు జిల్లాకు నీటి కష్టాలు తప్పవని హెచ్చరించారు. కర్ణాటకను నిలువరించకుంటే ఆ పాపం కాంగ్రెస్ పార్టీదే అవుతుందని నిరంజన్ రెడ్డి ఆరోపించారు.

సాగర్ మరమ్మతులపై 'జగ'డాలు

- రంగంలోకి కృష్ణాబోర్డు
- నేడు డ్యామ్‌కు అధికారులు

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ డ్యామ్ మరమ్మతు పనులపై ఆంధ్రప్రదేశ్‌లోని జగన్ ప్రభుత్వం అభ్యంతరాలు తెలుపుతుండటంతో కృష్ణా నది యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) రంగంలోకి దిగింది. వర్షాకాలానికి ముందు సాగర్ మరమ్మతు పనులను తెలంగాణ చేపట్టిన విషయం తెలిసిందే. ఏపీ వైపు నీటిని తీసుకెళ్లే సాగర్ కుడికాలువకు సంబంధించిన ఒక గేటు గతంలో కొట్టుకుపోగా.. ఆ గేటుతోపాటు 8 గేట్లను తెలంగాణ ప్రభుత్వం కొత్తగా బిగించింది. ఆ గేట్ల పైన బీటీరోడ్డు మరమ్మతులు, ఇతర పనులను చేయాల్సి ఉంది. ఇక గేట్లు ఉండే క్రేన్‌కు సంబంధించిన పట్టాల పనులు కూడా పూర్తవ్వాల్సి ఉంది. ప్రస్తుతం ఆ పనులు జరుగుతుండగా.. దీనిపై అభ్యంతరం తెలుపుతూ ఈనెల 16వ తేదీన కృష్ణాబోర్డుకు ఏపీ సర్కారు లేఖ రాసింది. . 2014 రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ అనంతరం శ్రీశైలం డ్యామ్ నిర్వహణ బాధ్యతలను ఆంధ్రప్రదేశ్, నాగార్జునసాగర్ బాధ్యతలను తెలంగాణ నిర్వహిస్తోంది. వర్షాకాలానికి ముందే సాగర్ మరమ్మతులు పూర్తిచేయడానికి వీలుగా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పనులు జరుగుతుండగా.. ఓ దశలో సీఆర్‌పీఎఫ్ అడ్డుకోగా.. మరోవైపు లేఖలతో ఏపీ అభ్యంతరాలు తెలిపింది. దాంతో కృష్ణాబోర్డు అనుమతితో ఇటీవలే పనుల్లో కదలిక వచ్చింది. ఏపీ అభ్యంతరాల నేపథ్యంలో కృష్ణాబోర్డు రంగంలోకి దిగింది. ఈనెల 22, 23వ తేదీల్లో కేఆర్ఎంబీకి చెందిన సూపరింటెండెంట్ ఇంజనీర్(ఎస్‌ఈ) జి.వరలక్ష్మి నేతృత్వంలోని అధికారులు డ్యామ్‌ను చేరుకొని.. పనులను పర్యవేక్షించనున్నారు.